RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 26 నవంబర్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:148

## భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచింది కొనియాడిన ప్రధాని నరేంద్ర మోడీ



**ఉత్తర ప్రదేశ్ నవంబర్ 25:** భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందని ప్రధాని నరేంద్ర మోడీ కొనియాడారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందని అన్నారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రసంగం ప్రారంభించారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి ఇవాళ పూర్ణాహుతి అని.. ధర్మధ్వజం కేవలం జెండా మాత్రమే కాదని తెలియజేశారు. ఈ ధర్మధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం అని..సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నం అని ప్రశంసించారు. ఈ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందని, ఈ ధర్మధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుందని అన్నారు. కర్త, కర్మవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెప్తుందని, పేదలు, దు:ఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని చెప్పారు. ధర్మధ్వజాన్ని దూరం నుంచి చూసినా రాముడిని చూసినంత పుణ్యం వస్తుందని, కోట్లాది మంది రామభక్తుల కల ఇవాళ సాకారమైందని మోడీ పేర్కొన్నారు. రామమందిర నిర్మాణానికి సహకరించిన అందరికి నమస్కరిస్తున్నానని, ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగాడో అయోధ్య చెప్తుందని తెలిపారు. రాముడు కులం చూడడు.. భక్తి మాత్రమే చూస్తాడని, ఆ ధర్మ పురుషుడు శ్రీరాముడికి బేధభావాలు ఉండవని అన్నారు. శతాబ్దాల నాటి గాయాలకు ఇవాళ ఉపశమనం లభించిందని, ఐదు శతాబ్దాలుగా ఉన్న సమస్య పరిష్కారమైందని అన్నారు. ధర్మధ్వజంపై ఉన్న కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకని ఆనందాన్ని వ్యక్తం చేశారు. మన చుట్టూ కొందరు బానిస భావజాలం ఉన్నవారు ఉన్నారని, బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు అని సూచించారు. ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు భారత్ అని.. శతాబ్దాల క్రితమే భారత్ ప్రజాస్వామ్య విధానం ఉందని అన్నారు. తమిళనాడు ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెప్తోందని, భారత్ లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడని గుర్తుచేశారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని.. బానిస భావజాలం ఉన్నవారని చెబుతున్నారని, వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలని పిలుపునిచ్చారు. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని, అయోధ్య రాముడిని ఇప్పటికే 45 కోట్ల మంది దర్శించుకున్నారని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. అయోధ్యలో రామమందిర శిఖరంపై వైభవంగా రామాలయ ధ్వజారోహణం మోడీ ఎగరవేశారు. ఆలయ శిఖరంపై కాషాయ పతాకాన్ని ఆవిష్కరించారు. అభిజిత్ ముహూర్తంలో రామాలయ శిఖరంపై ధ్వజారోహణం చేశారు. 2020 ఆగస్టు 5న రామమందిరం నిర్మాణానికి భూమి పూజ జరిగింది. అయోధ్యలో 2024 జనవరి 22న బాలరాముడి ప్రాణప్రతిష్ఠ చేశారు. ధర్మధ్వజంపై శ్రీరాముడు, సూర్యుడు, ఓం కోవిదర చెట్టు చిహ్నాలు ఉన్నాయి. ధ్వజరోహణంతో అయోధ్య రామమందిర నిర్మాణం సంపూర్ణమైంది.

## తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

### మూడు విడుతల్లో ఎన్నికలు
### మంగళవారం నుంచే అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్
### డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు
### 12,728 సర్పంచ్ స్థానాలు, 1,12,242 వార్డు స్థానాలకు ఎన్నికలు



**హైదరాబాద్ నవంబర్ 25 ప్రజాబలం ప్రతినిధి**తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. మూడు విడుతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల కోడ్ మంగళవారం నుంచే అమలులోకి వస్తుందని వెల్లడించారు. ఒక దశకు మరొక దశకు మధ్య రెండు, మూడురోజుల వ్యవధి ఉంటుందని తెలిపారు. 12,728 సర్పంచ్ స్థానాలు, 1,12,242 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు.తొలి దశలో 4200 సర్పంచ్ స్థానాలు, 37,440 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. తొలి దశ ఎన్నికల నామినేషన్లకు ఎల్లుండి నుంచే అవకాశం ఉంటుందన్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. పోలింగ్ అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచే ఓట్ల లెక్కింపు జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారన్నారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించామని, కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారని ఎస్ఈసీ కుముదిని పేర్కొన్నారు. ఈ నెల 27నుంచి తొలి దశల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నది. నవంబర్ 30 నుంచి రెండో విడత ఎన్నికలకు నామినేషన్లు మొదలుకానుండగా.. మూడో దశ నామినేషన్ల ప్రక్రియ డిసెంబర్ 3వ తేదీన ప్రారంభమవుతుందని రాణి కుముదిని వివరించారు.

## కొనుగోలుదారులకు చుక్కలు..
## ఒకేరోజు భారీగా పెరిగిన పసిడి, వెండి ధరలు..!

హైదరాబాద్ నవంబర్ 25 పసిడి ధరలు కొనుగోలుదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇప్పటికే ఆకాశన్నంటిన ధరలతో సామాన్యులు బంగారమంటేనే బెంబేలెత్తిపోతున్నారు. గత మూడురోజుల కాస్త ఊరటనిచ్చిన ధరలు తాజాగా.. ఒకేరోజు అమాంతం పెరిగాయి. మూడురోజుల నష్టాల తర్వాత దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 24 క్యారెట్ల తులం బంగారం రూ.3500 పెరిగి తులం రూ.1,28,900కి పెరిగిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ధ్రువీకరించింది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.3500 పెరిగి తులానికి రూ.1,28,300కి చేరుకుంది. ఇక వెండి సైతం బంగారం బాటలో దూసుకుపోతున్నది. ఒకే రోజుకు రూ.5,800 పెరిగి.. కిలో ధర రూ.1,60,800కి పెరిగింది. పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో స్థానిక ఆభరణాల వ్యాపారుల నుంచి డిమాండ్ పెరిగిందని మార్కెట్ వర్గాలు తెలిపాయి.ప్రధాన కరెన్సీలతో పోలిస్తే యూఎస్ డాలర్ బలహీనపడడం బంగారం ధరల పెరుగుదలకు దారి తీసిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ (కమోడిటీస్) సౌమిల్ గాంధీ తెలిపారు. విదేశీ మార్కెట్‌లో ఔన్సు బంగారం 0.09 శాతం తగ్గి 4,131.09 డాలర్లకు చేరుకుంది. ఇక వెండి 0.40 శాతం తగ్గి ఔన్సుకు 51.15కి తగ్గింది. ప్రపంచవ్యాప్తంగా స్థిరమైన ట్రెండ్ మధ్య మంగళవారం ఫ్యూచర్స్ ట్రేడ్‌లో బంగారం ధరలు రూ.1,458 పెరిగి రూ.125,312కి చేరాయి. వచ్చే నెలలో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటును తగ్గిస్తుందనే అంచనాలు మరింత పెరిగాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (%వీజశ%)లో డిసెంబర్ డెలివరీకి సంబంధించిన గోల్డ్ ఫ్యూచర్స్ 1.18 శాతం పెరిగి రూ.1,25,312కి చేరుకుంది.అలాగే, సిల్వర్ ఫ్యూచర్స్ కొనుగోళ్ల కారణంగా.. డిసెంబర్‌లో డెలివరీకి వెండి ధర 1.67 శాతం పెరిగి కిలోకు రూ.1,57,065కి పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో డిసెంబర్‌లో డెలివరీకి కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఔన్సుకు 47.8 పెరిగి 4,142 డాలర్లకు చేరింది. డిసెంబర్‌లో డెలివరీకి కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్ 1.94 శాతం పెరిగి ఔన్సుకు 51.30 డాలర్లకు పెరిగింది. రిలయన్స్ సెక్యూరిటీస్ సీనియర్ రీసెర్చ్ అనలిస్ట్ జిగర్ త్రివేది మాట్లాడుతూ.. మంగళవారం బంగారం ధరలు ఔన్సుకు 4,140 డాలర్లకు చేరిందన్నారు. గత సెషన్‌తో పోలిస్తే లాభాలను నమోదు చేశాయన్నారు. ఫెడ్ వైఖరి నేపథ్యంలో వచ్చే నెలలో వడ్డీ రేటు తగ్గింపు అంచనాలు పెరిగాయన్నారు.డిసెంబర్‌లో 25 బేసిస్ పాయింట్ల రేటు కోత అవకాశం 81 శాతం ఉంటుందని ట్రేడర్స్ ఆశిస్తున్నారని.. వారం కిందట 40 శాతం నుంచి గణనీయంగా పెరిగిందని త్రివేది తెలిపారు. డాలర్ ఇండెక్స్ స్థిరంగా ఉందని, 100 మార్కుపైన ట్రేడవుతోందని.. రష్యా-ఉక్రెయిన్ శాంతి ఒప్పందంపై అంచనాలు బంగారం, వెండి లాభాలను పరిమితం చేస్తోందని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ కమోడిటీస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి అన్నారు. బులియన్ ధరల భవిష్యత్తుపై అంచనా వేయడానికి పెట్టుబడిదారులు కీలకమైన యూఎస్ డేటా కోసం ఎదురు చూస్తున్నారని రిలయన్స్ సెక్యూరిటీస్ త్రివేది చెప్పారు. సెప్టెంబర్ రిటైల్ అమ్మకాలు, ఉత్పత్తిదారుల ధరల సూచిక డేటా, నిరుద్యోగ వాదనలు అమెరికా ఆర్థిక వ్యవస్థ, ద్రవ్య విధానంపై ఫెడ్ వైఖరి ఎలా ఉండబోతుందో తెలుస్తుందన్నారు.

## జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

### ఔటర్ రింగ్ చుట్టుపక్కల 27 మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనం
### సోలార్ పవర్ తరహాలోనే పంప్డ్ స్టోరేజ్ పవర్ వినియోగం పెంపు
### రాష్ట్రానికి వచ్చే కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ
### ఎన్టీపీసీ అధ్వర్యంలో చేపట్టాలని రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌లో కొత్త నిర్మానాలు
### హైదరాబాద్‌లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటు
### కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవీ..!




**హైదరాబాద్ నవంబర్ 25 ప్రజాబలం ప్రతినిధి** జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఔటర్ రింగ్ చుట్టుపక్కల ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్‌ను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు నాలుగు గంటల పాటు వివిధ అంశాలపై చర్చించింది. ఈ సందర్భంగా పలు కీలక విషయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

1. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలో ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.ఔటర్ రింగ్ రోడ్ లోపల బయట, ఓఆర్ఆర్ ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీ లో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు అవసరమైన జీహెచ్ఎంసీ యాక్ట్, తెలంగాణ మున్సిపల్ యాక్ట్ లను సవరించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.పెద్ద అంబర్‌పేట, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్ కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించారు.

మిగతా 2లో

ప్రజాబలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లకు డిగ్రీ అర్హత
అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా
రిపోర్టర్లు ఇంటర్ అర్హత ఉండవలెను.
→ ఆసక్తి గల వారు సంప్రదించగలరు.
CELL NO; 98483 84973
1-9-18/A,RAMNAGAR,
HYDERABAD. 500 020

# ప్రజాబలం

26 నవంబర్ 2025 బుధవారం


## రాజ్యాంగంలో భారతీయతపై చర్చ

భారత రాజ్యాంగం, జాతీయ జెండా, కులవ్యవస్థపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అభిప్రాయాలపై ఎప్పుడూ విమర్శలు వినిపిస్తూనే ఉంటాయి.ఈ మూడు ప్రధాన అంశాలపై స్వాతంత్ర్యం నుంచి ఇప్పటిదాకా అనేక సందర్భాల్లో ఆర్ఎస్ఎస్ చాలాసార్లు తన అభిప్రాయాలు మార్చుకుంది."అనేక పశ్చిమ దేశాల రాజ్యాంగాల నుంచి అనేక విషయాలు తీసుకుని వైవిధ్యభరితంగా మన రాజ్యాంగం రూపొందించారు. దాంట్లో మన సొంతం అని పిలవడానికి ఏదీ లేదు. మన జాతీయ లక్ష్యానికి సంబంధించి, మన జీవితాల్లోని ప్రాధాన్యాలకు సంబంధించి ఒక్క పదమున్నా అదులో ఉందా? లేదు.." అని 'బంచ్ ఆఫ్ థాట్స్' పుస్తకంలో సంఘ్ రెండో అధ్యక్షుడు మాధవ్ సదాశివరావ్ గోల్వాల్కర్ రాశారు"రేపు అధికారం చేపట్టబోతున్నవాళ్లు మన చేతుల్లో త్రివర్ణజెండా ఉంచుతారు. కానీ దాన్ని హిందువులు ఎప్పుడూ గౌరవించరు, తమ సొంతంగా భావించరు. మూడు అనే పదం మంచిది కాదు. మూడు రంగులతో ఉండే జెండా మానసికంగా చాలా తీవ్రమైన చెడు ప్రభావం చూపుతుంది. దేశానికి ప్రమాదకరమైనది" అని భారతకు స్వాతంత్ర్యం రావడానికి ఒకరోజు ముందు 1947 ఆగస్టు 14న తన పత్రిక ఆర్గనైజర్‌లో ఆర్ఎస్ఎస్ రాసిన వ్యాఖ్యలను చాలామంది విమర్శిస్తుంటారు.ఆర్ఎస్ఎస్ భారత రాజ్యాంగాన్ని తిరస్కరించిందని ప్రముఖ లాయర్, రాజకీయ వ్యాఖ్యాత ఏజీ నూరానీ 'ది ఆర్ఎస్ఎస్: దేశానికి ప్రమాదం' అనే తన పుస్తకంలో రాశారు. ఏజీ నూరానీ బాంబే హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పనిచేశారు."రాజ్యాంగాన్ని హిందూ వ్యతిరేకమైనదిగా పేర్కొంటూ, దేశంలో తాము ఎలాంటి రాజకీయం కోరుకుంటున్నామో తెలియజేస్తూ 1993 జనవరి 1న సంఘ్ శ్వేతపత్రం ప్రచురించింది. భారత్ సమగ్రతను, సోదరభావాన్ని, మతపరమైన సామ్రాజ్యత్వాన్ని దెబ్బతీసింది ఎవరు? ఆకలి చావులకు, నిరుద్యోగితకు, అవినీతికి, మతపరమైన అసహనానికి కారణం ఎవరు? దీనికి సమాధానం 'భారత ప్రస్తుత రాజ్యాంగం' అనే శ్వేతపత్రంలో ఉంది" అని నూరానీ రాశారు.1992 డిసెంబరు 6న బాబ్రీ మసీదు విధ్వంసం జరిగిన కొన్ని రోజుల తర్వాత ఈ శ్వేతపత్రం ప్రచురితమైంది."ప్రస్తుత రాజ్యాంగం దేశ సంస్కృతి, స్వభావం, పరిస్థితులు మొదలైన వాటికి విరుద్ధంగా ఉంది. దీనిపై ఇతర దేశాల ప్రభావం ఎక్కువగా ఉంది. ప్రస్తుత రాజ్యాంగాన్ని రద్దు చేసిన తర్వాతే మన ఆర్థిక విధానం, న్యాయ, పరిపాలనా నిర్మాణం, ఇతర జాతీయ సంస్థల గురించి మనం కొత్తగా ఆలోచించాల్సి ఉంటుంది" అని శ్వేతపత్రం పీఠికలో స్వామి హీరానంద్ రాసినట్లు నూరానీ చెప్పారు.రాజ్యాంగంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తులో ఈ దేశం నీతి, ప్రతిభకు అనుగుణంగా రాజ్యాంగాన్ని స్వీకరించాలని 1993 జనవరిలో అప్పటి ఆర్ఎస్ఎస్ చీఫ్ రాజేంద్ర సింగ్ రాశారని తన పుస్తకంలో నూరానీ పేర్కొన్నారు.1993 జనవరి 24న అప్పటి బీజేపీ అధ్యక్షుడు మురళీ మనోహర్ జోషి కూడా రాజ్యాంగాన్ని కొత్తగా పరిశీలించాలనే డిమాండ్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో పునరుద్ఘాటించారు.2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు, కొంతమంది బీజేపీ నేతలు 'అబ్‌కీ బార్ 400 పార్' (ఈసారి మేము 400 దాటతాం)అన్న నినాదం నిజమైతే...అది రాజ్యాంగాన్ని మారుస్తుందని ప్రకటనలు చేయడం ప్రారంభించారు.అలా చేయాలనే ఉద్దేశం లేదని బీజేపీ చాలాసార్లు స్పష్టం చేసినప్పటికీ, రాజ్యాంగంలో భారీగా ప్రాథమిక మార్పులు చేయడానికి పార్టీ ప్రయత్నించిన ఉదాహరణలు ఉన్నాయి.అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడినప్పుడు, వారు చేసిన మొదటి పని రాజ్యాంగాన్ని సమీక్షించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం. చాలా గందరగోళం చెలరేగిన తర్వాత వారు కమిటీ ఏర్పాటుకు గల కారణాన్ని మార్చారు. రాజ్యాంగాన్ని పూర్తిగా సమీక్షించడానికి బదులుగా, ఇప్పటివరకు రాజ్యాంగం ఎలా పనిచేసిందో కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు" అని నీలాంజన్ ముఖోపాధ్యాయ్ తెలిపారు.వాజ్‌పేయి ప్రభుత్వంలో రాజ్యాంగాన్ని సమీక్షించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేశారు, ప్రస్తుత రాజ్యాంగం స్థానంలో కొత్త రాజ్యాంగం ఉండాలని ఆర్ఎస్ఎస్, బీజేపీ భావించాయని ముఖోపాధ్యాయ్ తెలిపారు.నరేంద్ర మోదీ మాత్రం 2014లో ప్రధాని అయిన వెంటనే రాజ్యాంగం భారతదేశంలోని ఏకైక పవిత్ర గ్రంథం అని, పార్లమెంటును ప్రజాస్వామ్య దేవాలయం అని పిలవడం ప్రారంభించారు"ఈ రాజ్యాంగాన్ని మన ప్రజలు తయారుచేశారు. రాజ్యాంగం మన దేశ ఏకాభిప్రాయం. కాబట్టి రాజ్యాంగాన్ని క్రమశిక్షణగా అనుసరించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం. ఆర్ఎస్ఎస్ ఇప్పటికే దీన్ని విశ్వసిస్తోంది. స్వతంత్ర భారతదేశం అన్ని చిహ్నాలను, రాజ్యాంగ స్ఫూర్తిని మేము పూర్తిగా గౌరవిస్తూనే ఉన్నాం" అని ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు మోహన్ భగవత్ 2018లో దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మాట్లాడుతూ అన్నారు.బద్రీ నారాయణ్ ఒక సామాజిక చరిత్రకారుడు, సాంస్కృతిక శాస్త్రవేత్త. ఆయన ప్రస్తుతం అలహాబాద్‌లోని గోవింద్ వల్లభ్ పంత్ సోషల్ సైన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు."రాజ్యాంగాన్ని పూర్తిగా గౌరవిస్తున్నామని, రాజ్యాంగంతోనే ఉన్నామని, రాజ్యాంగ విలువలను విశ్వసిస్తున్నామని కొన్నేళ్లుగా ఆర్ఎస్ఎస్ స్పష్టం చేస్తోంది. వివాదాలు సృష్టించాలనుకునేవారు ఆ విషయాన్నుంచి లేవనెత్తుతున్నారు. అన్నింటిలో రాజకీయాలు చూడొద్దు. మోహన్ భగవత్ లేదా ఆయన కంటే ముందు బాలాసాహెబ్ దియోరాస్ చేసిన ఆర్ఎస్ఎస్ ప్రకటనలను మీరు గమనిస్తే, ఆర్ఎస్ఎస్ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని విశ్వసిస్తోందని స్పష్టంగా తెలుస్తుంది" అని నారాయణ్ అన్నారు.ఆర్ఎస్ఎస్‌కు రాజ్యాంగంతో లోతైన అనుబంధం ఉందని, రాజ్యాంగానికి సంబంధించి గత రెండు దశాబ్దాలుగా ఆర్ఎస్ఎస్ వైఖరి రాజ్యాంగానికి అనుకూలంగా ఉందని, అందులో ఎలాంటి వైరుధ్యం లేదని ప్రొఫెసర్ బద్రీ నారాయణ్ చెప్పారు.భారత పార్లమెంటు రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు అయిన సందర్భంగా డిసెంబరు 2024లో జరిగిన వేడుకలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రాజ్యాంగం, మనుస్మృతి అంశంపై హిందుత్వ సిద్ధాంతకర్త వి. డి. సావర్కర్ రచనలను ఉదహరించడం ద్వారా బీజేపీని లక్ష్యంగా చేసుకున్నారు.తన కుడి చేతిలో రాజ్యాంగం, ఎడమ చేతిలో మనుస్మృతి కాపీని పట్టుకుని రాహుల్ గాంధీ మాట్లాడారు. మన రాజ్యాంగంలో భారతీయత ఏమీ లేదని, రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలని సావర్కర్ తన రచనలో స్పష్టంగా పేర్కొన్నారని రాహుల్ గాంధీ చెప్పారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. నాలుగు రోజుల తర్వాత, సంఘ్‌తో సంబంధం ఉన్న వ్యక్తులు రాసిన ఓ సంపాదకీయంలో రాజ్యాంగంలో భారతీయత ఏమీ లేదని రాసి ఉంది" అని దిల్లీ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రం బోధించిన, ఆర్ఎస్ఎస్, హిందూ జాతీయవాదం అనే విషయాలపై అనేక పుస్తకాలు రాసిన ప్రొఫెసర్ షంసుల్ ఇస్లాం చెప్పారు.ప్రస్తుత ప్రభుత్వం రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణంపై, దానిని మార్చలేమని 1973లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై చర్చను ప్రారంభించిందని ముఖోపాధ్యాయ్ చెప్పారు."రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణం అనేదేమీ లేదని, ప్రతిదీ మార్పువచ్చని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, న్యాయశాఖ మాజీ మంత్రి కిరణ్ రిజిజు అందుకే వాదిస్తున్నారు. చట్టసభ అత్యున్నతమని వారు చెబుతున్నారు....అంటే రాజ్యాంగంలో ఏదైనా మార్చడానికి మాకు పార్లమెంటులో మెజారిటీ ఉంటే చాలు" అని ముఖోపాధ్యాయ్ చెప్పారు"ఆ సమయంలో జాతీయ స్వాతంత్ర్య పోరాటానికి కాంగ్రెస్ ప్రధాన ప్రవంతి వేదికగా ఉండేది నిజం. స్వాతంత్ర్య లక్ష్యం నుంచి ఆర్ఎస్ఎస్ కూడా ప్రేరణ పొందింది. కానీ కాంగ్రెస్‌తో పోలిస్తే ఆర్ఎస్ఎస్‌కు భిన్నమైన ఉనికి ఉంది. ఆర్ఎస్ఎస్ ఉనికికి చిహ్నం కాషాయం. కాబట్టి, నా ఉద్దేశం ప్రకారం డాక్టర్ హెడ్గేవార్ రాసిన లేఖలో రెండు విషయాలు ఉండుంటాయి..'మనం స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొంటున్నాం కానీ మన ఉనికి భిన్నమైంది. కాబట్టి మనం మన సొంత జెండాను ఎగురవేయాలి' అని హెడ్గేవార్ రాసి ఉంటారు" అని రామ్ బహదూర్ రాయ్ అభిప్రాయపడ్డారు.'మన జాతీయ జెండా లేదా హిందీలో మనం పిలిచే 'తిరంగా' మనందరికీ ప్రియమైనది. 1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యం పొందిన రోజు, 1950 జనవరి 26న భారత్ రిపబ్లిక్‌గా అవతరించిన రోజు నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంలో తిరంగాను ఎగురవేశారు" అని సంఘ్ అఖిల భారత ప్రచార ఇన్‌చార్జ్ సునీల్ అంబేకర్ తన పుస్తకం 'ఆర్ఎస్ఎస్ రోడ్ మ్యాప్స్ ఫర్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ'లో రాశారు.1963లో గణతంత్ర దినోత్సవ కవాతులో పాల్గొన్న వాలంటీర్లు త్రివర్ణ పతాకం పట్టుకున్నారని అంబేకర్ కూడా చెప్పారు.

# మహిళా సాధికారత తోనే రాష్ట్రం వేగంగా అభివృద్ధి

## మంత్రి దామోదర రాజనర్సింహ







సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/జిల్లాలోని అందోల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలను మంగళవారం పంపిణీ చేశారు. మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ & టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై చెక్కులను అందజేశారు. మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో నిజమైన మార్పు వస్తుంది. మహిళా సాధికారతే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గంలోని 4039 మహిళా సంఘాలకు రూ.4.52 కోట్లు, జిల్లాలో 15909 సంఘాలకు మొత్తం రూ.18.25 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలు ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శకాలు అవుతున్నాయని మంత్రి అన్నారు,పావలా వడ్డీ రుణాలను ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిదే. 1994లోనే మహిళా సంఘాలను బలోపేతం చేసిన ప్రభుత్వ నాయకత్వం ఆయనదే. కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం కూడా సంఘాలకు మద్దతు ఇచ్చింది. అయితే గత పది సంవత్సరాలుగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల గురించిన మాటే లేకుండా పోయింది. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను తిరిగి ఆర్థికంగా బలపరుస్తోంది అని ఆయన తెలిపారు,అభయహస్తం, ఆమ్ ఆద్మీ బీమా, గృహ జ్యోతి, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు క్యాంటీన్లు-పెట్రోల్ పంపుల కేటాయింపు, సన్న బియ్యం, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గ్రూపులకు భాగస్వామ్యం ప్రజా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలని ఆయన గుర్తుచేశారు,ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు ఇందిరమ్మను అత్యధిక మెజార్టీతో ఎన్నుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇందిరమ్మ ఉక్కు మహిళ. బ్యాంకులను జాతీయీకరించిన ఘనత ఆమెదే. భూమిలేని పేదలకు భూములు కేటాయించి వారి జీవితాల్లో వెలుగులు నింపింది కూడా ఇందిరమ్మే అని మంత్రి తెలిపారు,సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తుండటం, సుల్తాన్‌పూర్‌లో జేఎన్టీయూ, నర్సింగ్, పాలిటెక్నిక్, మోడల్ కాలేజీల ఏర్పాటు, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు ,, ప్రభుత్వ ఆస్పత్రుల అప్‌గ్రేడేషన్ ప్రాధాన్యతతో కొనసాగుతున్నాయని వివరించారు,మహిళల బాధ్యత, నిబద్ధత, కుటుంబాలను నిలబెట్టే శక్తి కలిగినవారు. ఆలోచన శక్తి, తరక శక్తి మహిళల్లో అపారంగా ఉంది. వారిని విద్యావంతులు చేసి, నైపుణ్యాలను పెంపొందిస్తే సమాజ అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రపంచంలో ఏ దేశమైనా మహిళా సాధికారత ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతుంది అని మంత్రి పేర్కొన్నారు,మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్యలు జాతీయ రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి దరఖాస్తు చేయాలని సూచిస్తూ, ఆ భూములపై మహిళా సంఘాలు వ్యాపారాలు చేపట్టేందుకు లోన్లు, అవకాశాలు అందిస్తామని అన్నారు. మహిళలు కొత్త వ్యాపార ప్రణాళికలు రూపొందించి మరిన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతల్లో రూ.50 కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయనుంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం మా ప్రభుత్వ ధ్యేయం అని మంత్రి పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, పిడి డిఆర్డిఓ జ్యోతి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పెరిస, వివిధ మండలాల మహిళా సమాఖ్య అధ్యక్షులు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆదికి, సిరిసిల్ల ఇన్చార్జి కలెక్టర్ కు త్రుటిలో తప్పిన పెను ప్రమాదం.



వేములవాడ టౌన్, (ప్రజాబలం), మంగళవారం రోజున వేములవాడ మున్సిపల్ పరిధిలోని వేములవాడ సిరిసిల్ల ప్రధాన రహదారి ప్రక్కన నిర్మాణం కొనసాగుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుండగా బేస్మెంట్ మీదికి నాయకులతో కలిసి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తో కలిసి పరిశీలిస్తుండగా ఒక్కసారిగా కుంగిన బేస్మెంట్.

ఊహించని ఈ ఘటనతో అక్కడ ఉన్న నాయకులు, ప్రభుత్వ అధికారులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురి అయ్యారు.

ప్రభుత్వ విప్, ఇంచార్జ్ కలెక్టర్ కు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

గత పది సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన డబుల్ బెడ్ రూముల నిర్మాణాలు నాసిరకంగా నిర్మించడం, మధ్యలోనే పనులు నిలిచిపోవడం, అట్టి డబుల్ బెడ్ రూమ్ లు నిర్మించిన ప్రాంతం రేగడి మట్టి ప్రాంతం కావడం, గత పది సంవత్సరముల నుండి డబుల్ బెడ్ రూమ్ ల కింద నీటి నిల్వ ఉండడంతో బేస్మెంట్ కుంగి పోయినట్లు ప్రత్యక్షంగా చూసిన వారు తెలిపారు.

ప్రస్తుత అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆగిపోయిన డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలను పునర్నిర్మిస్తున్న క్రమంలో ఈ సంఘటన చోటుచేసుకుంది.

# జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

2. రాష్ట్రంలో ఇప్పుడున్నఎన్పిడిసిఎల్ ఎస్పిడిసిఎల్ రెండు డిస్కమ్‌లతో పాటు కొత్తగా మూడో డిస్కమ్ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, మిషన్ భగీరథ, సురక్షిత మంచి నీటి పథకాలు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ సీవరేజ్ బోర్డ్ పవర్ కనెక్షన్లన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి వస్తాయి.

3. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, రాబోయే పదేండ్లకు అవసరమయ్యే విద్యుత్ సరఫరా, విద్యుత్ ఉత్పత్తి అంచనాలను కేబినెట్ సమగ్రంగా చర్చించింది.

విద్యుత్ విభాగం అధికారులు సమగ్రంగా సమర్పించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను పరిశీలించింది. పునరుత్పాదక విద్యుత్ వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నిబంధనల ప్రకారం.. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా 3000 మెగా వాట్ల సోలార్ పవర్ కొనుగోలుకు వీలైనంత తొందరగా టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది. ఐదేండ్ల పాటు విద్యుత్ సరఫరా చేసే కాల పరిమితి ఒప్పందాలతో ఈ టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయించింది.

4. సోలార్ పవర్ తరహాలోనే పంప్డ్ స్టోరేజ్ పవర్ వినియోగం పెంచాల్సి ఉంది. 2000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది. ఐదేండ్ల కాల పరిమితితోనే ఈ టెండర్లు కూడా పిలవాలని కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకు వచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్ల వద్ద ఉన్న ఎంఓయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగా వాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది.

ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్ ను ముందుగా మన డిస్కమ్ లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది.

5. రాష్ట్రానికి వచ్చే కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ లో భాగంగా రాష్ట్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా స్థాపించే పరిశ్రమలు తమకు అవసరమైన విద్యుత్‌ను తమతంత తామే సొంతంగా ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించింది. కొత్త పరిశ్రమలు క్యాప్టివ్ పవర్ జనరేషన్ కు అప్లై చేసుకుంటే వెంటనే అనుమతి ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యానికి సంబంధించి ఎలాంటి గరిష్ట పరిమితి లేదు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలకు ఇప్పుడున్న విధానంలోనే విద్యుత్ సరఫరా జరుగుతుంది.

6. రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌లో కొత్తగా నిర్మించే 800 మెగావాట్ల ప్లాంట్‌ను ఎన్టీపీసీ ఆధ్వర్యంలో చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. పాల్వంచ, మక్తల్ లోనూ ఎన్టీపీసీ ఆధ్వర్యంలో విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులను సూచించింది. ఎన్టీపీసీకి ఈ యూనిట్ నిర్మాణం అప్పగిస్తే ఎంత విద్యుత్ యూనిట్ రేట్ పడుతుంది. జెన్ కో ద్వారా చేపడితే ఎంత రేట్ పడుతుందో.. ముందుగా అంచనాలు వేసుకొని తుది పరిశీలన చేయాలని కేబినెట్ నిర్ణయించింది.

7. హైదరాబాద్‌లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బెంగుళూరులో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఉంది. ఇటీవలే అక్కడ అమలు చేసిన విధానాన్ని అధికారులు అధ్యయనం చేసి వచ్చారు. అక్కడ అమలు చేసిన విధానం ప్రకారం జీహెచ్ఎంసీ పరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటుకు దాదాపు రూ. 14 వేల 725 కోట్ల ఖర్చు అవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. హైదరాబాద్ సిటీని విద్యుత్ సర్కిల్ వారీగా మూడు విభాగాలుగా విభజించుకొని.. ఈ ప్రాజెక్ట్ చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. విద్యుత్ తో పాటు టీ ఫైబర్, వివిధ కేబుల్ నెట్‌వర్క్ వైర్లన్నీ అండర్ గ్రౌండ్‌లోనే ఉండేలా చేయాలని, ఆ కంపెనీలతో సంప్రదింపులు జరపాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించి పర్చింగ్ ప్లాన్ రెడీ చేయాలని అధికారులను ఆదేశించింది.

8. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్ద నల్లబెల్లి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి 20.28 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

9. ములుగు జిల్లా ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో స్పోర్ట్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

10. జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో కొత్తగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న 56 ఏటీసీ లతో పాటు కొత్తగా 6 ఐటీఐలలో ఏటీసీ లను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది.

# ప్రభుత్వ వైఖరి బాధ్యతారాహిత్యం



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 25 (ప్రజాబలం)** ఖమ్మం రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల పట్ల బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నదని రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు అన్నారు స్థానిక పెన్షనర్స్ భవన్లో జరిగిన రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు 30 సంవత్సరములు పైగా ప్రభుత్వ రంగానికి సేవలు అందించి ఉద్యోగ విరమణ అనంతరం న్యాయబద్ధంగా రావలసిన ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ కేవలం పెన్షన్ మాత్రమే ప్రతినెలా ఇస్తూ మిగిలిన అన్ని ప్రయోజనాలను విడుదల చేయకుండా వారిని ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వ విధానాలకు స్థానిక ఎన్నికలలో చేదు అనుభవాలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుకు గతంలో రిటైర్డ్ ఉద్యోగులంతా సహకరించాలని కానీ నేడు పెన్షనర్ల సహకారంతో బాధ్యతలు చేపట్టిన ప్రస్తుత ప్రభుత్వం వారిని తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నదని ప్రభుత్వ వైఖరి పట్ల పెన్షనర్లందరూ విసిగి వేసారి ఉన్నారని దాని ప్రభావం స్థానిక ఎన్నికలలో పడకుండా ఉండాలంటే ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులను చర్చలకు పిలిచి పరిష్కారం కోసం వెంటనే కృషి ప్రారంభించాలని వారన్నారు అనంతరం జిల్లా కమిటీ నాయకులను రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు జిల్లా నాయకులను శాలువతో సత్కరించారు జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకటనారాయణ ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచంద్రరావు పి సాంబశివరావు ఆర్ దుర్గాదేవి జిల్లా నాయకులు టీ జనార్దన్ ఎస్ ఉపేందర్ రావు సుగుణ రాజేంద్రన్ జానయ్య కాజా మొయినుద్దీన్ వజ్జా శ్రీనివాసరావు సి బాబురావు తదితరులు పాల్గొన్నారు



# బీసీలపై రాజకీయ వివక్షత దుర్మార్గం

## బిసిలకు 22శాతం రిజర్వేషన్ లను పట్టిష్టంగా అమలు చేయాలి

## బీసీ రిజర్వేషన్లపై జిల్లా కలెక్టర్ పునర్ ఆలోచనచేసి న్యాయం చేయాలి

## న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తాం

## బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆర్జెసి కృష్ణ, మేకల సుగుణారావు




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 25 (ప్రజాబలం)** కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలకు హామీ ఇచ్చారన్నారు. కోర్టు పరిధిలో ఉన్నందున జీవో నెంబర్ 46 ప్రకారం బీసీలకు 22 శాతం అమలు అమలు చేయకుండా 11.7 శాతం అమలుచేసేందుకు ప్రయత్నం చేస్తూ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆర్జెసి కృష్ణ, మేకల సుగుణారావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తుందని ఆరోపించారు. జీవో 46 ప్రకారం బీసీలకు 22శాతం రిజర్వేషన్ ను అమలు చేయకుండా 11.7శాతం రిజర్వేషన్లు అమలు చేయడం దారుణం అన్నారు. అన్ని రాజకీయ పక్షాలు బీసీ రిజర్వేషన్లపై స్పందించాలని విజ్ఞప్తి చేశారు. రఘునాథపాలెం, తిరుమలాయపాలెం మండలాల్లో సగానికి పైగా ఉన్న బీసీలకు ఒక్క రిజర్వేషన్ కూడా ప్రకటించకపోవడం దుర్మార్గం అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ బిసి రిజర్వేషన్లపై పునర్ ఆలోచన చేసి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీలకు 22 శాతం అమలయ్యేంతవరకు న్యాయపోరాటం చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిసి జేఏసీ నాయకులు, పిట్టల నాగేశ్వరరావు, కూరాకుల నాగభూషణం, పెరుగు వెంకటరమణ యాదవ్, కొలిచెలం గీత, చల్ల హనుమంతు, చైతన్య తదితరులు పాల్గొన్నారు

# అక్రమ నిర్మాణం - విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

## నమ్మించి మోసం చేశారు

## రెండు గదులు ఇంటి స్థలంకొని 14 లక్షలు మోసపోయాం

## విలేకర్ల సమావేశంలో బాధితుడు పావులూరి వెంకటేశ్వర్లు




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 25 (ప్రజాబలం)** ఖమ్మం నగరం మధురానగర్ 3వ లైన్లో ఎన్ఎస్పి కాలవకట్టపై మండే వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఎన్ఎస్పి స్థలాన్ని ఆక్రమించి డాక్యుమెంట్లు ఫ్లాట్ నెంబర్ లేకుండా ఇండ్లు నిర్మించి విక్రయించేందుకు నమ్మించి 14 లక్షలు మోసం చేశారని పావులూరి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశాడు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2005 లో 150 గజాల స్థలాన్ని 2-233/7 ఇంటి నెంబర్ పేరుతో 1032 గజాలు కుటుంబ సభ్యుల పేరుతో ఆక్రమించి తప్పుడు ధృపత్రాలు సృష్టించి, ఇండ్లు కట్టించి అమ్మకానికి పెట్టి మండే వెంకటేశ్వర్లు, ఆయన కుటుంబ సభ్యులు అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించాడు. అందులో భాగంగానే సర్వేనెంబర్ 412లో 168.81 గజాల స్థలంలో రెండు గదులు ఇల్లు నిర్మించి తన భార్య పేరుతో 2013లో 14 లక్షలకు అమ్మాడని వాపోయారు. ఎన్ఎస్పి అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారని అందులో నేను కొనుగోలు చేసిన ఇల్లు కూడా కూల్చివేసారని తెలిపారు. ఇట్టి విషయంపై మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేశామని చెప్పారు. మండే వెంకటేశ్వర్లు అతని కుటుంబ సభ్యులు చేసే మోసాలను ప్రజలు గమనించి ఎవ్వరూ కూడా అటువంటి ఇంటి స్థలాలు, ఇండ్లను కొనుగోలు చేసి మోసపోవద్దని పేర్కొన్నారు. ఎన్ఎస్పి, మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్.. ఎన్ఎస్పి భూముల్లో అక్రమ నిర్మాణాలు, విక్రయాలపై విచారణచేసి వారిపై కఠిన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు ఈ విలేకరుల సమావేశంలో జాలాది రవికుమార్ పాల్గొన్నారు

# బీసీలకు డిసిసి అధ్యక్ష పదవి పట్ల హర్షం

## భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు

## తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీసీ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు

**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 25 (ప్రజాబలం)**తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి అడుగు అభినందనీయమని, ఖమ్మం డిసిసి అధ్యక్ష పదవి బీసీ వర్గానికి చెందిన నూతి సత్యనారాయణ గౌడ్ ను నియమించడం బీసీ వర్గాలకు గర్వకారణం అని, ముఖ్యంగా బీసీ వర్గాలకు రాజకీయ నాయకత్వంలో గౌరవప్రదమైన స్థానాలు కల్పించడం, భాగస్వామ్యం ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీకి,




తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీసీ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ... బీసీ వర్గాల అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం నిరంతరం పోరాడుతున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దూరదృష్టితో ఎన్ని అవాంతరాలేర్పడినప్పటికీ బీసీలకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కల్పించడం ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీసీ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు, బీసీ జెఏసి చీఫ్ అడ్వైజర్ చేకూరి చైతన్య, బీసీ నాయకులు యాదాల నాగేశ్వరావు, నంద్యాల నరసింహరావు, నరేందర్, శ్రీపతి రామనాథం, సూత్రపు రాంబాబు, మండల రాకేష్, రావులపాటి శ్రీనివాస రావు, సూత్రాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో మార్పు

## ఆందోల్‌లో వడ్డీ లేని రుణాల పంపిణీ




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 25 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:**జిల్లాలోని ఆందోల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలను మంగళవారం పంపిణీ చేశారు. మహిళా ఉన్నతి%-%తెలంగాణ ప్రగతి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ %a% టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,హాజరై చెక్కులను అందజేశారు. మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో నిజమైన మార్పు వస్తుంది. మహిళా సాధికారతే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ– అందోల్ నియోజకవర్గంలోని 4039, మహిళా సంఘాలకు రూ.4.52 కోట్లు, జిల్లాలో 15909, సంఘాలకు మొత్తం రూ.18.25 కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలు ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శకాలు అవుతున్నాయన్నారు .



పావలా వడ్డీ రుణాలను ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిదే. 1994లోనే మహిళా సంఘాలను బలోపేతం చేసిన ప్రభుత్వ నాయకత్వం ఆయనదే. కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వం కూడా సంఘాలకు మద్దతు ఇచ్చింది. అయితే గత పది సంవత్సరాలుగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల గురించిన మాటే లేకుండా పోయింది. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి, నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను తిరిగి ఆర్థికంగా బలపరుస్తోంది అని మంత్రి దామోదర్ వివరించారు వివరించారుఅభయహస్తం, ఆమ్ ఆద్మీ బీమా, గృహ జ్యోతి, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు క్యాంటీన్లు%-%పెట్రోల్ పంపుల కేటాయింపు, సన్న బియ్యం, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గ్రూపులకు భాగస్వామ్యం ప్రజా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలని ఆయన గుర్తుచేశారు.ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు ఇందిరమ్మను అత్యధిక మెజార్టీతో ఎన్నుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇందిరమ్మ ఉక్కు మహిళ. బ్యాంకులను, జాతీయాకరించిన ఘనత ఆమెదే.



భూమిలేని పేదలకు భూములు కేటాయించి వారి జీవితాల్లో వెలుగులు నింపింది కూడా ఇందిరమ్మే అని మంత్రి తెలిపారు.సింగూరూ ప్రాజెక్టును టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తుండటం, సుల్తాన్‌పూర్‌లో జేఎన్టీయూ, నర్సింగ్, పాలిటెక్నిక్, మోడల్ కాలేజీల ఏర్పాటు, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ ఆస్పత్రుల అప్‌గ్రేడేషన్, ప్రాధాన్యతతో కొనసాగుతున్నాయని వివరించారు.మహిళలు బాధ్యత, నిబద్ధత, కుటుంబాలను నిలబెట్టే శక్తి కలిగినవారు. ఆలోచన శక్తి, తరక శక్తి మహిళల్లో అపారంగా ఉంది. వారిని విద్యావంతులు చేసి, నైపుణ్యాలను పెంపొందిస్తే సమాజ అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రపంచంలో ఏ దేశమైనా మహిళా సాధికారత ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతుంది అని మంత్రి పేర్కొన్నారు.మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్యలు జాతీయ రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి దరఖాస్తు చేయాలని సూచిస్తూ, ఆ భూములపై మహిళా సంఘాలు వ్యాపారాలు చేపట్టేందుకు లోన్లు, అవకాశాలు అందిస్తామని అన్నారు. మహిళలు కొత్త వ్యాపార ప్రణాళికలు రూపొందించి మరిన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి, నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతల్లో రూ.50 కోట్లు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయనుంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం మా ప్రభుత్వ ధ్యేయం అని మంత్రి పేర్కొన్నారు.....

# రామాపురం డంపింగ్ యార్డులోని చెత్త నిర్వహణ త్వరగా పూర్తి చేయండి

## ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్. మౌర్య.

రామాపురం డంపింగ్ యార్డులోని చెత్త నిర్వహణ గడువులోపు త్వరగా పూర్తి చేయాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. రామాపురం వద్దనున్న లెగసీ వేస్ట్ డంపింగ్ యార్డును మంగళవారం అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు లెగసీ వేస్ట్ ను శుభ్రం చేస్తున్నామని తెలిపారు. కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు, అధికారులు కలసి త్వరగా చెత్త నిర్వహణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి దశ లో అక్టోబర్ 2వ తేదీ నాటికి 2,21,000 మెట్రిక్ టన్నుల చెత్తను నిర్వహణ చేశారని తెలిపారు. రెండవ దశలో 65000 మెట్రిక్ టన్నుల చెత్త నిర్వహణను డిసెంబర్ 31 లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గడువు లోపు చెత్త నిర్వహణ చేసేలా అధికారులు పరిశీలన చేయాలని తెలిపారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ రమణ, చెత్త నిర్వహణ ప్లాంట్ నిర్వాహకులు, తదితరులు ఉన్నారు.

# బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవం చేస్తే, 10 లక్షల ప్రోత్సాహ నిధులు ఇస్తా.

**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్.**
**మాట ఇస్తే తప్పే ప్రసక్తే లేదని వెల్లడి.**
**కాంగ్రెస్ ప్రభుత్వ వద్ద నయా పైసా నిధులు లేవు.**
**నిధులు తెచ్చేది, ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే.**
**సర్పంచ్ ఎన్నికలు జరిగేది కూడా కేంద్ర నిధుల కోసమే.**
**పొరపాటు చేస్తే 5 ఏండ్లు నరకయాతన తప్పదు.**



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బంపర్ ఆఫర్ ప్రకటించారు . గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే ఆ గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 10 లక్షల రూపాయల నిధులను అందజేస్తానని కేంద్రమంత్రి ప్రకటించారు. తాను ఒకసారి మాట ఇస్తే తప్పే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ ప్రజలను ఏకం చేసి అభివృద్ధి వైపు దృష్టి సారించేలా ప్రోత్సహించేందుకే ఈ నిధులను ప్రకటించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు బండి సంజయ్ మంగళవారం రోజున మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.

గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు 5 లక్షల ప్రోత్సాహక నిధులు ఇస్తామని హామీ ఇవ్వడంతో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో దాదాపు 70 గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవం చేశారు. కానీ ఐదు సంవత్సరాలైనా ఆయా గ్రామాలకు కేసీఆర్ ప్రభుత్వం నయా పైసా ఇవ్వకుండా మొండి చేయి చూపింది. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సైతం ఏకగ్రీవం పేరుతో నజరానా ప్రకటించి మోసం చేసింది. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పాలకుల మాటలు నమ్మి ఏకగ్రీవం చేసిన పంచాయతీల ప్రజలు ఆర్థికంగా నష్టపోయారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటూ పడింది. ఎన్నికల్లో మరోసారి మోసం చేసేందుకు ఆ రెండు పార్టీలు మళ్ళీ ప్రలోభ పెట్టేందుకు సిద్ధమవుతున్నాయి. మాయ మాటలు నమ్మి మోసపోవద్దని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను కోరారు.

భారతీయ జనతా పార్టీ మాట ఇస్తే తప్పదు, బండి సంజయ్ ఎన్నడు చేసేదే చెప్తాడు. ఇచ్చిన మాట ప్రకారం ఈ పంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులుగా ఏకగ్రీవం చేస్తే ఆ గ్రామాలకు 10 లక్షల చొప్పున ప్రోత్సాహంగా నిద్రిస్తానని మాట ఇస్తున్నాను అన్నాడు.

ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ప్రజల ముందు కొన్ని వాస్తవాలు ఉంచుతున్నారన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయా పైసా ఇయ్యలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పైసలు లేవు, నన్ను కోసినా నయా పైసా రాదు అని సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడమే ఇందుకు నిదర్శనం. అట్లాగే బిఆర్ఎస్ పదేండ్ల పాలనలో గ్రామపంచాయతీల అభివృద్ధికి పైసా ఇయ్యలేదు. అప్పులు తెచ్చి అభివృద్ధి చేసిన సర్పంచులకు బిల్లులు రాక అప్పుల వల్ల ఆత్మహత్య చేసుకునే దుస్థితి ఏర్పడడమే నిదర్శనం అన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిధులు ఇస్తుంది నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రమే. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను కేంద్ర నిధులతో కొనసాగుతున్నవే, భవిష్యత్తులోనూ గ్రామాలకు నిధులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే, అసలు పంచాయతీ ఎన్నికలు నిర్వహించేది కూడా కేంద్ర నిధుల కోసమేనని వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. పంచాయతీ ఎన్నికలు జరగకపోతే కేంద్ర నిధులు రావని భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తుందే తప్ప వాస్తవానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని చిత్త శుద్ధి కాంగ్రెస్ కు లేదు అన్నారు.

ఇక ఎమ్మెల్యే, ఎంపీల విషయానికొస్తే ఎమ్మెల్యేలకు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ప్రత్యేకంగా నిధులు లేవు. గతంలో ఇచ్చిన సిడిఎఫ్ ను ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసింది. ఫలితంగా ఎమ్మెల్యేగా గెలిచిన పంచాయతీలకు నయా పైసా కూడా ఇవ్వలేని పరిస్థితి. కానీ పార్లమెంటు సభ్యుడిగా ఉన్న నాకు ఎంపీ లాండ్స్ నిధులు ఉన్నాయి. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబుల్ రూపంలో పెద్ద ఎత్తున కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి ఇప్పటికే విద్య, వైద్య రంగాలను అభివృద్ధి చేసేందుకు ఖర్చు చేస్తున్న విషయం మీకు తెలిసింది అన్నారు. ఎన్నికల్లో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవం చేసినట్లయితే ఆయా గ్రామ పంచాయతీలకు 10 లక్షల చొప్పున ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తానన్నారు. పూర్తిస్థాయిలో ఆ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. దీంతో పాటు కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నందున కేంద్రాన్ని ఒప్పించి మరిన్ని నిధులు తెచ్చి పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

నిధులు ఇచ్చేది, తెచ్చేది బిజెపి మాత్రమేనని, మరి అట్లాంటప్పుడు ఇతర పార్టీలు బలపరిచిన అభ్యర్థులకు ఓటేసి ఏం లాభం అని అన్నారు. పొరపాటున కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ పలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే కొత్తగా నిధులు రాకపోగా, కేంద్రం నుండి వచ్చే నిధులను కూడా దారి మళ్లించే ప్రమాదం ఉందని, అందుకే మాయ మాటలు నమ్మకండి అని అన్నారు. ప్రలోభాలకు మోసపోకండి అని, పొరపాటు చేస్తే ఐదు సంవత్సరాలు నరకయాతన తప్పదని, అందుకే ఆలోచించి నిర్ణయం తీసుకోండని, బిజెపి బలపరిచిన అభ్యర్థులకు ఓటేసి గెలిపిద్దామని, మన గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.

# కట్టుతప్పుతున్న ఎమ్మెల్యేలు

విజయవాడ, నవంబర్ 25, 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ (టీడీపీ), జనసేన, బీజేపీ కూటమి 164 సీట్లతో అధికారంలోకి వచ్చింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) కేవలం 11 సీట్లతో ప్రతిపక్షంగా మిగిలింది. ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని జగన్ అసెంబ్లీకి రావడం మానేశారు. ఈ "బలహీన ప్రతిపక్షం" కూటమి ప్రభుత్వానికి "సమస్యగా" మారిన సూచనలు కనిపిస్తున్నాయి. తమకు "ఎదురు లేదని" ఎమ్మెల్యేలు కట్టుతప్పుతున్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోవడం రాష్ట్ర రాజకీయాలను పూర్తిగా మార్చేసింది. అవినీతి ఆరోపణలు, పాలనలో ఘోరాలు, రైతులు, మహిళలు, యువతలో అసంతృప్తి కారణంగా వైసీపీ ఘోరంగా ఉడిపోయింది. వైసీపీకి ప్రతిపక్ష హోదాకు అవకాశం లేకపోవడం వల్ల.. అసెంబ్లీ రూల్స్ ప్రకారం 10% సీట్లు అవసరం అయినా రాకపోవడం వల్ల "సైలెంట్ ఓపోజిషన్" స్థితిని సృష్టించింది. ప్రతిపక్ష బలహీనత ప్రభుత్వానికి "ఫ్రీ పాస్" ఇస్తోంది. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ రాకపోవడం, హౌస్ కమిటీల్లో ఉండకపోవ ఫలితంగా, ప్రభుత్వ నిర్ణయాలపై రాజ్యాంగ వేదికపై ప్రశ్నించడం తగ్గిపోయింది."సరైన ప్రతిపక్షం లేకపోవడం" కూటమి ప్రభుత్వానికి రెండు వైపులా సమస్యలు సృష్టిస్తోంది. ఎదురు లేకపోవడం వల్ల ప్రభుత్వం సులభంగా రీఫార్మ్స్ అమలు చేస్తోంది. జనసేన, బీజేపీలు కూటమి భాగస్వాములు కావడం వల్ల అంతర్గత విమర్శలు తక్కువ. కానీ ప్రతిపక్షం లేకపోవడం "అకౌంటబిలిటీ"ను తగ్గిస్తుంది. వైసీపీ అసెంబ్లీకి రాకపోవడం పార్లమెంటరీ డెమాక్రసీకి దెబ్బ అనుకోవచ్చు. బలమైన ప్రతిపక్షం లేకపోవడం ప్రభుత్వాన్ని "అబ్యూజ్ ఆఫ్ పవర్"కు ప్రేరేపిస్తుంది. ఇప్పుడు అదే జరుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష బలహీనత వల్ల కొంతమంది ఎమ్మెల్యేలు "కట్టుతప్పుతున్నారన్న"ఆరోపణలుపెరిగాయి. ఎదురు లేకపోవడం వల్ల "చెక్స్ అండ్ బాలెన్సెస్" లేకపోవడం అనైతికతకు దారి తీస్తుంది. ప్రతిపక్షం లేకపోవడం వల్ల ఎమ్మెల్యేలు "సెల్ఫ్-సర్వింగ్" మోడ్‌లోకి వెళ్లారు.అందుకే ఎమ్మెల్యేలపై ఆరోపణలు వస్తున్నాయి. టీడీపీతో పాటు జనసేన పార్టీ ఎమ్మెల్యేలు కూడా కొంత మంది ప్రత్యేకంగా దందాలు చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. స్వయంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేల తీరుపై హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయితే వారిలో ఎంత మంది పట్టించుకుంటున్నారో లేదో స్పష్టత లేదు. ఎమ్మెల్యేల వల్ల ప్రభుత్వానికి ఎంతో ఇబ్బంది ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.ప్రతిపక్షం లేకపోవడం వల్ల "ఇన్‌ఫైటింగ్" పెరిగే అవకాశం కనిపిస్తోంది. టీడీపీ-జనసేన మధ్య ఇలాంటివి తరచూ కనిపిస్తున్నాయి. ప్రభుత్వంలో ఉన్నప్పుడు వివిధ అంశాలపై వేర్వేరు అభిప్రాయాలు సహజమే కానీ.. అవి ప్రతిపక్షం లేకపోవడం వల్ల రావడం సమస్యలు సృష్టిస్తుంది. ప్రతిపక్షం లేకపోవడం వల్ల అకౌంటబిలిటీని తగ్గించి, అనైతిక ప్రవర్తనలకు దారి తీస్తోంది. ఎమ్మెల్యేలు "ఎదురు లేదని" లాభపడుతున్నారనే ఆరోపణలు నిజమవుతున్నాయి. ఇది లాంగ్-టర్మ్‌లో ప్రభుత్వానికి బూమరాంగ్ అవుతుంది. అందుకే కూటమి ప్రభుత్వం జాగ్రత్త పడాల్సిన అవసరం కనిపిస్తోంది.

# హస్తినపై మనస్సులో.. అమరావతిలో తనువు

ఏలూరు, నవంబర్ 25, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఎమ్మెల్యే పదవి పట్ల సంతృప్తిగా లేరు. ఆయన చూపంతా హస్తినపైనే ఉంది. గత ఎన్నికల సమయంలో రఘురామ కృష్ణరాజు నరసాపురం పార్లమెంటు టిక్కెట్ కోసం చివర వరకూ ప్రయత్నించారు. అయితే అది బీజేపీ కోటాలోకి వెళ్లిపోవడంతో ఆయనకు ఎక్కడో ఒకచోట స్థానం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఉండి శాసనసభ నుంచి టీడీపీ పోటీ చేయించింది. గెలిచిన తర్వాత డిప్యూటీ స్పీకర్ పదవిని అప్పగించింది. కేబినెట్ ర్యాంకు పదవి అయినప్పటికీ ఆయన మనసంతా ఢిల్లీపైనే ఉంది. వచ్చే ఎన్నికల నాటికి తాను పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఆయన భావిస్తున్నట్లే కనపడుతుంది. ఆయన తన సన్నిహితుల వద్ద చేస్తున్న వ్యాఖ్యలు కూడా ఇలాగే ఉంటున్నాయి.ఆయన తన సన్నిహితుల వద్ద చేస్తున్న వ్యాఖ్యలు కూడా ఇలాగే ఉంటున్నాయి.అయితే అప్పటికే ఉండి నియోజకవర్గానికి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మంతెన రామరాజు ను ఒప్పించి రఘురామ కృష్ణరాజుకు టీడీపీ నాయకత్వం ఆ సీటును కేటాయించింది.

మంతెన రామరాజుకు నామినేటెడ్ పోస్టు ఇచ్చింది. ఆయనను ఏపీఐఐసీ ఛైర్మన్ గా నియమించింది. అయితే అక్కడ జనసేన లో కూడా కొంత అసంతృప్తి కనపడుతుంది. ఉండి నియోజకవర్గం తమకు కావాలని గత ఎన్నికల్లోనే జనసేన గట్టిగా పోరాడింది. అయితే రఘురామ కృష్ణరాజు కోసమే కాకుండా,టీడీపీ సిట్టింగ్ సీటు కావడంతో జనసేకు ఇవ్వలేదు. ఉండి జనసేన ఇన్ ఛార్జి నాగరాజుకు ఇప్పటి వరకూ ఎలాంటి పదవి దక్కకపోవడంతో ఆయన అసంతృప్తిగా ఉన్నారని సమాచారం. నాగరాజు శెట్టి బలిజ సామాజికవర్గం నేత కావడంతో ఆయన తన అసంతృప్తిని సన్నిహితుల ముందు వెళ్లగక్కుతున్నారట.మరొకవైపు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు మాత్రం వచ్చే ఎన్నికల్లో ఉండి నుంచి పోటీ చేయడానికి పెద్దగా ఇష్టపడటం లేదు. రఘురామ కృష్ణరాజుకు రాష్ట్ర రాజకీయాల కంటే ఢిల్లీలో ఉండటమే ఎక్కువగా ఇష్టపడతారు. ఆయన ఈసారి గట్టిగా తనకు టిక్కెట్ కావాలని పట్టుబడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో నరసాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారని తెలిసింది. ప్రస్తుతం నరసాపురం ఎంపీగా ఉన్న శ్రీనివాసవర్మ కేంద్ర మంత్రిగా కూడా ఉన్నారు.

అయితే ఆయనను తప్పించి రఘురామ కృష్ణరాజుకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇస్తారా? అన్నది సందేహమే అయినప్పటికీ ఈసారి టీడీపీ కోటాలో నరసాపురం తనకు కేటాయించాలని రఘురామ కృష్ణరాజు పట్టుబట్టే అవకాశముందంటున్నారు

# జగన్ కు దగ్గరవుతున్న జేసీ ఫ్యామిలీ..

అనంతపురం, నవంబర్ 25, అనంతపురం మాజీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి కుమారుడు జేసీ పవన్ రెడ్డి వైసీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. జేసీ దివాకర్ రెడ్డి ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఆయన వారసుడిగా మొన్నటి ఎన్నికల్లో రాజకీయాల్లో రావాలని భావిస్తే టీడీపీ టిక్కెట్ కేటాయించలేదు. ఒక కుటుంబంలో ఒకరికే టిక్కెట్ అన్న సూత్రంతో జేసీ పవన్ రెడ్డికి టిక్కెట్ ఇవ్వని టీడీపీ నాయకత్వం జేసీ ప్రభాకర్ రెడ్డి కుమారుడు అస్మిత్ రెడ్డికి తాడిపత్రి నియోజకవర్గం టిక్కెట్ ఇచ్చింది. అయితే వచ్చే ఎన్నికల్లోనూ ఒకే కుటుంబానికి ఒకే టిక్కెట్ అనేది టీడీపీ అనుసరిస్తే తాడిపత్రి మాత్రమే జేసీ కుటుంబానికి దక్కుతుంది. అనంతపురం పార్లమెంటు మళ్లీ కూడా దక్కదు. . అందుకే జేసీ పవన్ రెడ్డి వైసీపీకి దగ్గరవుతున్నారని తెలిసింది. అనంతపురం పార్లమెంటు నియోజకవర్గంపై ఇప్పటికీ జేసీ కుటుంబానికి పట్టు ఉంది. అయితే తన తండ్రి సోదరుడు కుమారుడు టీడీపీలో ఉండటం, తాను వైసీపీ లోకి వెళితే ఏ మేరకు కలసి వస్తుందన్న దానిపై ఇంకా తర్జన భర్జన పడుతున్నారని తెలిసింది. జేసీ పవన్ రెడ్డికి ఒక "మెగా" కాంట్రాక్టరు సన్నిహితుడు కావడంతో ఆయన ద్వారా వైసీపీ టిక్కెట్ ను పొందేందుకు ప్రయత్నిస్తున్నారన్న ప్రచారం జరుగుతుంది. నిజానికి మరొకరి సిఫార్సు పవన్ రెడ్డికి పనిలేదు. వైసీపీ అధినేత జగన్ తో సత్సంబంధాలున్నాయి. ఇద్దరూ మంచిమిత్రులేనని అందరూ చెబుతారు. ఎన్నో ఏళ్ల నుంచి వీరి మధ్య మంచి రిలేషన్ నడుస్తుంది. ఇంకా చర్చల దశలోనే... అందుకే వచ్చే ఎన్నికలకు ముందే పవన్ రెడ్డి వైసీపీలో చేరే అవకాశముందని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. టీడీపీలో ఉంటే తమలో ఒక్కరికి మాత్రమే టిక్కెట్ దక్కుతుందని, అందుకని వేర్వేరు పార్టీల్లో ఉండటం మంచిదని భావిస్తున్నారు.

# ఏపీలో మ్యాజిక్ డ్రెయిన్స్

ఏలూరు, నవంబర్ 25, పల్లెల్లో మురుగునీటి వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 106 గ్రామ పంచాయతీలలో మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నారు. తొలివిడతగా 59 కిలోమీటర్ల మేరకు ఈ మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం జరగనుంది. తక్కువ ఖర్చు, దుర్వాసన లేకపోవటం, మెరుగైన నిర్వహణ వంటి కారణాలతో ప్రభుత్వం సిమెంట్ డ్రెయిన్ల బదులుగా మ్యాజిక్ డ్రెయిన్ల వైపు మొగ్గు చూపుతోంది. ఏపీలో ఇప్పటికే కొన్నిచోట్ల వీటి నిర్మాణం జరిగింది. అక్కడ మంచి ఫలితాలు వస్తూ ఉండటంతో మరికొన్ని చోట్ల నిర్మించనున్నారు.పల్లెలలో పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్ర వాతావరణం ఏర్పాటు చేసే దిశగా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా రాష్ట్రంలోని 106 గ్రామ పంచాయతీలల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టనుంది. గ్రామీణాభివృద్ధి శాక చీఫ్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ గోపీచంద్ ఈ విషయాన్ని వెల్లడించారు. 106 గ్రామపంచాయతీల పరిధిలో 59 కిలోమీటర్ల మేరకు మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామాలలో మురుగునీటి వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని భావిస్తున్న ఏపీ ప్రభుత్వం.. అందులో భాగంగానే మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టనుంది. పైలెట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే మ్యాజిక్ డ్రెయిన్లు ఏర్పాటు చేశారు. ఇవి సత్ఫలితాలు ఇస్తూ ఉండటంతో 106 గ్రామపంచాయతీలలో వీటిని నిర్మించాలని భావిస్తున్నారు. తొలి విడతగా 59 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు. మూడు నెలల తర్వాత మ్యాజిక్ డ్రెయిన్లను పూర్తిస్థాయిలో అమలు చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు భావిస్తు?న్నారు.మరోవైపు మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మురుగునీటి సమస్యలకు.. తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన పరిష్కారం లభిస్తుందని అధికారులు చెప్తున్నారు. అలాగే దుర్వాసన, దోమలు, కాలుష్యం వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చని భావిస్తున్నారు. ఇక ఆర్థికంగానూ ఇది మంచి పరిష్కారం కానుంది. ఒక కిలోమీటర్ మేరకు సిమెంట్ డ్రెయిన్ నిర్మించాలనే సుమారుగా రూ. 50 లక్షలు ఖర్చు అయితే.. ఈ మ్యాజిక్ డ్రెయిన్లు అయితే రూ.7.5 లక్షలకే పూర్తవుతుందని అధికారులు చెప్తున్నారు. అలాగే మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి తక్కువ స్థలం సరిపోతుంది. మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వచ్చే అవకాశం ఉండదు.మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణం కోసం తొలుత 2 అడుగుల లోతు, అరమీటర్ వెడల్పు ఉండేలా ఓ కాలువను తవ్వుతారు. అందులో తొలుత అడుగు మేర కొండరాయితో నింపుతారు. దాని పైపొరలో గులకరాళ్లు 8 అంగుళాల మేర నింపుతారు. దాని మీద కంకర రాళ్లు 4 అంగుళాల మేరపరుస్తారు. చివరిగా గండ్ర ఇసుక పోస్తారు. ఇలా మూడు పొరలతో ఈ మ్యాజిక్ డ్రెయిన్ నిర్మిస్తారు. డ్రెయిన్ మధ్యలో 50 మీటర్లకు ఓసారి ఇంకుడు గుంత ఏర్పాటు చేస్తారు. దీంతో మురుగునీరు నేలలోకి ఇంకుతుంది, అలాగే భూగర్భ జల స్థాయిలను మెరుగుపరుస్తుంది. వీటితో పాటుగా భారీ వర్షాల సమయంలో నీరు నిలిచిపోకుండా ఉంటుందని అధికారులు చెప్తున్నారు.

# శ్రీవారి ఆలయం నుండి శ్రీ పద్మావతి అమ్మవారికి సారె

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం నాడు పంచమితీర్థం ఉత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయం నుంచి సారె ను ఊరేగింపుగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లారు. ప్రతి ఏటా పంచమితీర్థం రోజున తిరుమల నుంచి సారె తీసుకెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. ముందుగా శ్రీవారి ఆలయంలో ఉదయం 2.30 నుండి పరిమళాన్ని(నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన మిశ్రమం) విమాన ప్రాకారంలో ఊరేగింపు చేపట్టారు. ఆ తరువాత ఉదయం 4.30 గంటలకు తిరుమల శ్రీవారి ఆలయం నుంచి పసుపు, కుంకుమ, ప్రసాదాలు, తులసి, వస్త్రాలు, ఆభరణంతో కూడిన సారె ఊరేగింపు మొదలైంది. సారెను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించారు. అనంతరం సారెను అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు. అనంతరం కాలినడకన తిరుమల నుంచి తిరుపతిలోని అలిపిరి వద్దకు తీసుకెళ్లారు. అక్కడినుండి కోమలమ్మ సత్రం, శ్రీ కోదండరామాలయం, శ్రీ గోవిందరాజస్వామి ఆలయం, లక్ష్మీపురం సర్కిల్, శిల్పారామం నుండి తిరుచానూరు పసుపు మండపం మీదుగా ఆలయం వద్ద అమ్మవారికి సారె సమర్పించారు. ఆభరణంతో కూడిన శ్రీవారి సారెను అలిపిరి వద్ద అదనపు ఈవో వెంకయ్య చౌదరి జేఈవో వీరబ్రహ్మంకు అందజేశారు.

# విశాఖపట్నంలో కొత్త జోష్

విశాఖపట్టణం, నవంబర్ 25, విశాఖపట్నంలో పర్యాటకుల సందడి అమాంతం పెరిగింది. ఐటీ, పరిశ్రమల రాకతో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. వారాంతాల్లో బీచ్‌లు కళకళలాడుతున్నాయి. వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ యాక్టివిటీస్ ఊపందుకున్నాయి. కార్డేలియా లగ్జరీ షిప్ రాకతో పాటు, హెలీ టూరిజం, గోల్ఫ్ కోర్సులు, స్నో పార్కులు వంటి అనేక ఆకర్షణలు రానున్నాయి. విశాఖను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.విశాఖపట్నంలో పర్యాటకుల సందడి పెరిగింది. ఐటీ కంపెనీలు, పరిశ్రమలు రావడంతో నగరంలో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ముఖ్యంగా వారాంతాల్లో బీచ్‌లు సందర్శకులతో కళకళలాడుతున్నాయి. దేశ విదేశాల నుంచి కుటుంబాలు ఇక్కడికి వస్తున్నాయి. బీచ్‌లకు మాత్రమే పరిమితం కాకుండా, కొత్త రకాల పర్యాటకాన్ని పరిచయం చేయడానికి సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. దీంతో నగరంలో వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ యాక్టివిటీస్ మరింత ఊపందుకున్నాయి.ఈ డిసెంబరులో కార్డేలియా లగ్జరీ షిప్ విశాఖపట్నం రానుంది. ఈ షిప్ రెండు, మూడు రోజుల పాటు విశాఖపట్నం క్రూజ్ టెర్మినల్‌లో నిలుపుతారు. విశాఖ-చెన్నై-అండమాన్ మధ్య నడిచేలా ప్యాకేజీలను ప్రణాళిక చేస్తున్నారు. ఇది అమల్లోకి వస్తే, ఈ షిప్ తరచుగా రాకపోకలు సాగిస్తుంది. విశాఖ తీరం వాటర్ గేమ్స్‌కు అనుకూలంగా ఉంటుంది. అందుకే సర్ఫింగ్, స్కూబా డైవింగ్, కయాకింగ్ వంటి వాటిపై ప్రజలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. వీకెండ్‌లో ఆన్‌లైన్ వెబ్‌సైట్లలో వీటి గురించి సెర్చ్ ఎక్కువగా ఉందట. రుషికొండ, భీమిలి, సాగర్‌నగర్ వంటి ప్రాంతాల్లో మరికొన్ని వాటర్ గేమ్స్ ఏర్పాటు చేయనున్నారు.అడ్వంచర్ గేమ్స్‌తో పాటుగా విశాఖపట్నం, అరకు ప్రాంతాల్లో హెలీ టూరిజం మళ్లీ ఊపందుకోనుంది. ఈ కొత్త హెలీ టూరిజం ప్రాజెక్టులో భాగంగా, గోల్ఫ్ కోర్సులు, స్నో పార్కులు, గోకార్టింగ్, మ్యూజియాలు, వాటర్ పార్కులు, థీమ్ బేస్డ్ పార్కులు వంటి అనేక ఆకర్షణలు రానున్నాయి. అంతేకాకుండా, హైథ్రిల్ రైడ్స్, జిప్‌లైన్, జెయింట్ స్వింగ్స్ వంటి సాహస క్రీడలు కూడా అందుబాటులోకి వస్తాయి. ఈ కార్యక్రమాలన్నీ పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించేలా రూపొందిస్తున్నారు.గతంలో వీఎంఆర్‌డీఏ హెలీ టూరిజం నడిపినప్పుడు, నగరం చుట్టూ తిరగడానికి టికెట్ ధర రూ.2,500గా ఉండేది. అరకులో కూడా పర్యటించేలా అప్పట్లో ఆలోచనలు కూడా చేశారు. విశాఖ ఉత్సవ్‌లో ఈ సేవలు కొనసా?యి.. కానీ ఆ తర్వాత నిలిచిపోయాయి. ఇప్పుడు విహంగ్ అడ్వంచర్స్ సంస్థతో ఒప్పందం కుదరడంతో, మళ్లీ ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇది పర్యాటక రంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని భావిస్తున్నారు.విశాఖపట్నం అడ్వంచర్ గేమ్స్‌కు అనుకూలమని భావిస్తున్నారు. అందుకే ఇప్పటికే అక్కయ్యపాలెం దగ్గర అడ్వెంచర్ థ్రిల్ సిటీ నడుస్తోంది. విశాఖపట్నం మాత్రమే కాదు విజయవాడలోని భవానీ ఐలాండ్‌లో థ్రిల్ సిటీని పీపీపీ విధానంలో నిర్మిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం స్థలం కూడా కేటాయించింది. విశాఖపట్నంలో వాటర్‌స్పోర్ట్స్, ప్రొఫెషనల్ గోకార్టింగ్ ఎరీనా ఏర్పాటు చేసే దిశగా ప్లాన్ చేస్తున్నారు. మొత్తం మీద విశాఖపట్నానికి పర్యాటకుల్ని ఆకర్షించేలా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాబోయే రోజుల్లో సాగర తీర నగరంలో పర్యాటకులతో మరింత సందడి కనిపించనుంది.

# చెత్తను వేయకుండా సూపర్ ప్లాన్

విశాఖపట్టణం, నవంబర్ 25, ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నివారించేందుకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త ఆలోచన చేసింది. స్థానికుల సహకారంతో దీనిని అమలు చేస్తోంది. చెత్త వేసే ప్రదేశాలను శుభ్రపరిచి.. దేవుడి ఫోటోలు, మొక్కల కుండీలు, ముగ్గులు ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా ఆ ప్రదేశంలో మరోసారి చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటున్నారు. కొన్ని ప్రదేశాల్లో ఇది మంచి ఫలితాలు ఇవ్వటంతో త్వరలోనే విశాఖ నగరం మొత్తం అనుసరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.వీధుల్లో నడిచివెళ్లేటప్పుడూ.. కొన్నిసార్లు గోడలపై గమనించే ఉంటారు.. ఇక్కడ మూత్రం పోసిన వాడు గాడిద. ఇక్కడ చెత్త వేస్తే శిక్షార్హం.. అంటూ కొటేషన్లు, హెచ్చరిక బోర్డులు గమనించే ఉంటారు. ఎవరెన్ని కొటేషన్లు రాసినా.. అధికారులు ఎన్ని హెచ్చరికలు చేసినా కొంతమంది మాత్రం పద్ధతి మార్చుకోరు. పరిశుభ్రతతో పనిలేదు.. అధికారుల హెచ్చరికలతో అస్సలు అవసరం లేదు.. తమ పంథా తమదే.. తమ పని తమదే. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు.. చెత్త వేసేస్తూ ఉంటారు. ప్రభుత్వం ఇంటింటికీ చెత్త సేకరణ జరుపుతున్నా.. చెత్త కుండీలు ఏర్పాటు చేసినా కూడా ఇలాంటి వారిలో మార్పులు ఆశించడం అత్యాశే అవుతోంది. కాలనీలలోని ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు, చెత్తను పారబోస్తూ అపరిశుభ్ర వాతావరణానికి కారణమవుతున్నారు. అలాంటి చోట్ల అధికారులు బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఇలాంటి వారిలో ఎలాంటి మార్పూ లేదు.దీంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఓ సరికొత్త ఆలోచన చేసింది. స్థానికుల సహకారంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తోంది. ఎక్కడైతే వ్యర్థాలను పారేస్తున్నారో అలాంటి ప్రదేశాలను గుర్తించి.. ఆ ప్రాంతాన్ని పరిశుభ్రం చేస్తున్నారు. ఆ తర్వాత దేవుడి ఫోటోలు పెట్టి.. ముగ్గులు వేస్తున్నారు. మరికొన్ని చోట్ల కుండీలలో మొక్కలు ఉంచుతున్నారు. ప్రయోగాత్మకంగా కొన్ని చోట్ల ఈ పద్ధతి అనుసరించగా సత్ఫలితాలు వచ్చాయి. అందుకే విశాఖపట్నం నగరం మొత్తం ఈ విధానం అనుసరించాలని జీవీఎంసీ ఆలోచనలు చేస్తోంది. దేవుడి ఫోటోలు పెట్టడం, ముగ్గులు పెట్టటంతో చెత్త వేసేవారిలో మార్పు వస్తోంది. తమ చర్యలను విరమించుకుంటున్నారు. దీంతో విశాఖపట్నం మొత్తం ఈ కార్యక్రమం అమలు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ వార్డులో ఉన్న ఎంవీపీ కాలనీ సెక్టార్?9లో ఇటీవల జీవీఎంసీ ఈ కార్యక్రమం నిర్వహించింది. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పరిసరాలను నిర్వహించడంపై స్థానికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్పొరేటర్ గోలగాని మంగవేణి ప్రజలు తమ పరిసరాలను చెత్త లేకుండా ఉంచుకోవాలని కోరారుచెత్త వేసే ప్రాంతంలో శుభ్రం చేసి ముగ్గులు వేశారు.

అలాగే బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను పారేసే వారిపై కఠినమైన జరిమానాలు విధిస్తామని జీవీఎంసీ అధికారులు హెచ్చరిస్తున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు.

అలా కాదని నిబంధనలు అతిక్రమించి చెత్త వేస్తే వేయి రూపాయలు జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నారు.

# ఖైరతాబాద్ కసరత్తు...

హైదరాబాద్, నవంబర్ 26, ఈసారి మునుపటి లెక్క కాదు. కంటోన్మెంట్ చేజారింది..జూబ్లీహిల్స్ మిస్ అయ్యింది. ఆ రెండు సిట్టింగ్ సీట్లలో సెంటిమెంట్ వర్కవుట్ కాలేదు. ఖైరతాబాద్ బై ఎలక్షన్ వస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో గెలిచి తీరాల్సిందేనని పట్టుదలతో ఉంది బీఆర్ఎస్. ఇక చేజారిన జూబ్లీహిల్స్ పక్కనే ఉన్న ఖైరతాబాద్‌కు కూడా ఉప ఎన్నిక ఖాయమన్న ప్రచారం ఊపందుకుంది. పార్టీ ఫిరాయింపుల ఎపిసోడ్‌లో ఖైరతారాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు తప్పదన్న చర్చ జరుగుతోంది. దానంపై వేటు పడటమో లేక అంతకంటే ముందే ఆయన రిజైన్ చేయడమో? ఏదో ఒకటి పక్కా అని టాక్ వినిపిస్తోంది.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమితో తీవ్ర నిరాశలో ఉన్న బీఆర్ఎస్..కచ్చితంగా ఖైరతాబాద్‌లో గెలిచి తీరాలన్న కసితో ఉంది. అందుకోసం ఇప్పటి నుంచే కసరత్తు స్పీడప్ చేసింది. బలమైన అభ్యర్థి కోసం గులాబీ పార్టీ వేట మొదలుపెట్టింది. అధికార కాంగ్రెస్ నుంచి మళ్లీ దానం నాగేందర్ పోటీ చేస్తే ఒకలా..లేదంటే మరోలా రెండు ప్లాన్స్ రెడీ చేస్తోంది గులాబీదళం. దివంగత నేత పీజేఆర్‌కు ఖైరతాబాద్ లో అభిమానులు ఉండటంతో..ఆయన తనయుడు, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ ను రంగంలోకి దించాలని అనుకుంటోందట బీఆర్ఎస్.ఒకసారి ఖైరతాబాద్ నుంచి, నియోజకవర్గాల పునర్విభజన తర్వాత జూబ్లీహిల్స్ నుంచి మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన విష్ణు..2023లో టికెట్ దక్కకపోవడంతో కారెక్కారు. మొన్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విష్ణు టికెట్ ఆశించినా..మాగంటి గోపీనాథ్ భార్య సునీతనే పోటీలో పెట్టారు గులాబీ బాస్ కేసీఆర్. కాబట్టి ఇప్పుడు ఖైరతాబాద్ ఉపఎన్నిక వస్తే విష్ణును పోటీ చేయిస్తే..పీజేఆర్ తనయుడిగా ఇప్పటికే ఆయనకున్న ఫాలోయింగ్‌తో ఖైరతాబాద్ లో దానం నాగేందర్‌కు గట్టి పోటీ ఇస్తాడని నమ్ముతోంది గులాబీ పార్టీ.ఇదే సమయంలో బీఆర్ఎస్ లో ఖైరతాబాద్ టికెట్ ను పలువురు ఆశిస్తున్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి 2014లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిన మన్నె గోవర్ధన్ రెడ్డి తనకే అవకాశం ఇవ్వాలని కోరుతున్నారట. ఒకవేళ తనకు టికెట్ ఇవ్వకపోతే తన భార్య మన్నె కవితకు ఛాన్స్ ఇవ్వాలని అడుగుతున్నారు. ప్రస్తుతం ఖైరతాబాద్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ గా ఉన్నారు మన్నె కవిత. 2018, 2023 రెండుసార్లు బీఆర్ఎస్ దానం నాగేందర్‌కు టికెట్ ఇస్తే సీటు త్యాగం చేసి సహకరించానని..ఈసారి తనకు, లేకపోతే తన భార్య మన్నె కవితకు టికెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నారట మన్నె గోవర్ధన్‌రెడ్డి.మరోవైపు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కూడా గతంలో ఖైరతాబాద్ నుంచి పోటీ చేశారు. బీసీ ఈక్వేషన్‌లో దాసోజు పేరు కూడా బీఆర్ఎస్ పరిశీలిస్తోంది. వీరితో పాటు మరికొందరు నేతలు ఖైరతాబాద్ బీఆర్ఎస్ టికెట్ రేసులో ఉన్నారని..పార్టీ ముందు తమ ప్రతిపాదన పెట్టారని అంటున్నారు. దీంతో ఖైరతాబాద్ నుంచి ఎవరిని బరిలోకి దింపాలని బీఆర్ఎస్ ఆలోచనలో పడింది. జూబ్లీహిల్స్ మాదిరి కాకుండా ఈసారి ఖైరతాబాద్ లో కచ్చితంగా గెలిచి తీరాలన్న పట్టుదలతో ఉన్న గులాబీ పార్టీ..బలమైన అభ్యర్థి కోసం వడపోస్తోందట.

# గచ్చిబౌలి తరహాలో కొమ్మాది క్రీడా ప్రాంగణం అభివృద్ధి

విశాఖపట్నం భీమిలి సమీపంలోని కొమ్మాది క్రీడా ప్రాంగణంలో హైదరా బాద్ గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్ తరహాలో టర్ఫ్ మైదానా న్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఈ నెల 28 నుంచి డిసెంబర్ 10 వరకు చెన్నై, మధురైలలో జరగనున్న హాకీ మెన్స్ జూనియర్ వరల్డ్ కప్ పోటీల ట్రోఫీని ఎమ్మెల్యేలు వెలగపూడి రామ కృష్ణ బాబు, పి. విష్ణుకుమార్ రాజు, సీ. హెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ లతో కలిసి విశాఖ జిల్లా పరిషత్ సమీపంలోని అంకోసా భవనంలో ఆవిష్కరించారు. విశాఖ పట్నం ఆధ్వర్యంలో జరిగిన ఎఫ్ఐహెచ్ హాకీ మెన్స్ జూనియర్ వరల్డ్ కప్ గ్రాండ్ ట్రోఫీ సెలబ్రేషన్స్లో ఎంపీ శ్రీభరత్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ ట్రోఫీని ఆవిష్కరించి, హాకీ క్రీడ అభివృద్ధికి విశాఖపట్నం చేస్తున్న కృషిని అభినందించారు. ఈ ప్రతిష్ఠాత్మక ట్రోఫీ విశాఖకు రావడం గౌరవకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాకీ క్రీడకు విశాఖ అందించిన సహకారాన్ని ఆయన కొనియాడారు.

# మయన్మార్లో 3.8 తీవ్రతతో భూకంపం



న్యూఢిల్లీ మయన్మార్లో సోమవారం సాయంత్రం 3.8 తీవ్రతతో భూకంపం సంభవించింది. సాయంత్రం 5:39 గంటలకు ఈ ప్రకంపనలు నమోదయ్యాయి. భూకంపం 139 కిలోమీటర్ల లోతులో, 24.96 డిగ్రీల ఉత్తర అక్షాంశం మరియు 95.12 డిగ్రీల తూర్పు రేఖాంశంలో కేంద్రీకృతమై ఉంది. ఈ సమాచారాన్ని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ చీ ద్వారా వెల్లడించింది.

# భారత్‌కు మాస్కో బంపరాఫర్

న్యూఢిల్లీ, నవంబర్ 25, (న్యూస్ పల్స్) ఇండియాకు ముడి చమురు ఎగుమతి చేస్తున్న రష్యా కంపెనీల మీద అమెరికా.. తన అక్కసు వెళ్లగక్కడమే కాక ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అమెరికా చర్యల వల్ల ఇండియాకు ముడి చమురు దిగుమతులు భారీగా తగ్గుతాయనే ఆందోళన వ్యక్తం అవుతోన్న నేపథ్యంలో.. మాస్కో ఇండియాకు బంపరాఫర్ ప్రకటించింది. ముడి చమురు దిగుమతుల మీద రెండేళ్లలో ఎన్నడు లేనంత రీతిలో భారీ స్థాయిలో డిస్కౌంట్ ప్రకటించింది. బ్యారెల్ మీద 7 డాలర్ల డిస్కౌంట్ ప్రకటిస్తూ రష్యా నిర్ణయం తీసుకుంది.

భారత్ రష్యా నుంచి అత్యధికంగా చమురు దిగుమతి చేసుకుంటున్న సంగతి తెలిసిందే. దీనిపై అక్కసు వెళ్లగక్కుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. కొద్ది రోజుల క్రితం సంచలన ప్రకటన చేశారు. రష్యా చమురు కంపెనీలపైన రాస్‌నెల్ట్, లుకోయిల్ సంస్థలతో పాటు వాటి అనుబంధ కంపెనీలపై డొనాల్డ్ ట్రంప్ ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సంస్థలతో భాగస్వామ్యం కలిగిన కంపెనీలపై తీవ్ర ప్రభావం పడనుంది. అలానే సమీప భవిష్యత్తులో భారత్‌కు ముడి చ దిగుమతులు మరింత పడిపోవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ ఆంక్షల నేపథ్యంలో రష్యా భారత్‌కు బంపరాఫర్ ప్రకటించిది. రెండేళ్లలో ఎన్నడు లేనంత తక్కువ ధరలకే.. ఇండియాకు ముడి చమరురును అందించేందుకు మాస్కో రెడి అయ్యిందిఈక్రమంలో రష్యా కీలక ప్రకటన చేసింది. ఇండియా రిఫైనర్లకు యూరల్స్ ధర డెలివరీ ప్రాతిపదికన.. డేటెడ్ బ్రెంట్‌తో పోలిస్తే.. బ్యారెల్ మీద సుమారు 7 డాలర్లు వరకు తగ్గింపు ప్రకటించింది. అయితే ఈ ఆఫర్ ఇప్పటి నుంచి వర్తించదు. డిసెంబరులో లోడ్ చేసి.. 2026, జనవరిలో ఇండియాకు చేరే కార్గోల మీద ఈ డిస్కౌంట్ ఆఫర్ వర్తించనుంది. అమెరికా ఆంక్షలు విధించడానికి ముందు యురల్స్.. ఒక్క బ్యారెల్ మీద సుమారు మూడు డాలర్ల వరకు డిస్కౌంట్ ఆఫర్ ఇచ్చింది. ఇప్పుడు దీన్ని ఏడు డాలర్లకు పెంచడం మరింత శుభపరిణామం అంటున్నారు.రోస్‌నెఫ్ట్, లుకోయిల్ సంస్థలపై అమెరికా విధించిన ఆంక్షలు అమలులోకి రావడంతో.. భారత రిఫైనర్లు రష్యన్ సంస్థల వద్ద నుంచి చమురు ఆర్డర్లను భారీగా తగ్గించాయి. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి తర్వాత నుంచి ఇండియా.. మాస్కో నుంచి చౌకైన చమురును విస్తృతంగా దిగుమతి చేసుకుంది. కానీ అమెరికా ఆంక్షల కారణంగా ఇప్పుడు దిగుమతి నిలిపి వేసింది.రోస్‌నెఫ్ట్, లుకోయిల్ సంస్థల మీద మాత్రమే కాక గాజ్‌ప్రోమ్ నెఫ్ట్, సుర్గుట్‌నెఫ్టెగాస్ కంపెనీల మీద అమెరికా ఆంక్షలు విధించింది. ఈక్రమంలో ఇండియా రిఫైనర్లు.. ప్రస్తుతం రష్యా వద్ద నుంచి కాక.. మధ్యప్రాచ్యం సహా ఇతర ప్రాంతాల నుంచి భారీ పరిమాణంలో ముడి చమురును కొనుగోలు చేస్తున్నాయి. రష్యా చమురు ధరల మీద భారీ స్థాయిలో డిస్కౌంట్ ప్రకటించడం వల్ల భారత్‌కు తాత్కాలికంగా లాభం కలిగించవచ్చు. కానీ రష్యా కంపెనీల మీద అమెరికా ఆంక్షల కారణంగా సరఫరా స్థిరత్వం అనిశ్చితంగా మారింది. రిఫైనర్లు తక్కువ ధరల వల్ల రష్యన్ చమురును కొనుగోలు చేయడానికి రెడీ అవుతున్నప్పటికీ.. దీర్ఘకాలంలో.. అమెరికా ఆంక్షలు దీన్ని మరింత క్లిష్టతరం చేస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కనుక ఈ డిస్కౌంట్ ఆఫర్ వల్ల ఇండియాకు పెద్దగా లాభం ఉండబోదని అభిప్రాయపడుతున్నారు.

# నల్గొండ కాంగ్రెస్ లో డీసీసీ చిచ్చు

నల్గొండ, నవంబర్ 25 నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వర్గాల మధ్య విభేదాలు తలెత్తాయి. ముఖ్యంగా, నల్గొండ జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి దక్కకపోవడంపై గుమ్ముల మోహన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను కోమటిరెడ్డి అనుచరుడు అవడం వల్లే రేవంత్ రెడ్డి మనుషులకు మాత్రమే పదవులు వస్తున్నాయని, అందుకే తనకు జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి రాకుండా చేశారని ఆయన ఆరోపించారు. తనకు నల్గొండ జిల్లా అధ్యక్ష పదవి దక్కుతుందని ఆశించానని, కానీ కాంగ్రెస్ పార్టీలో గట్టిగ తిడితేనే పదవులు వస్తాయని, నిబద్ధతతో పార్టీ జెండా మోసిన నాయకులకు పదవులు రావని గుమ్ముల మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారుతనకు జిల్లా అధ్యక్ష పదవి దక్కకపోవడానికి కులమే అడ్డంగా మారింది అని గుమ్ముల మోహన్ రెడ్డి ఆరోపించారు. పార్టీ ఏ కార్యక్రమాలకు పిలుపునిచ్చినా తాను నిబద్ధతతో పని చేశానని తెలిపారు. నల్గొండ, నకిరేకల్, మిర్యాలగూడ, మునుగోడు, నాగార్జున సాగర్ నియోజకవర్గాల్లోని నాయకులంతా తన పేరునే డీసీసీ అధ్యక్ష పదవికి సూచించారని, జిల్లాలో 75 శాతం మంది తన పేరే చెప్పినా పదవి దక్కలేదని తీవ్ర అసంతృప్తి వెళ్లగక్కారు.పార్టీ కోసం పనిచేస్తానని చెబుతూనే గుమ్ముల మోహన్ రెడ్డి తనకు జరిగిన అన్యాయాన్ని వెల్లగక్కారు. 'కోమటిరెడ్డి వెంకట్ రెడ్డ నా భుజం మీద చెయ్యేస్తే నాకు మంచి రోజులు వచ్చాయనుకున్నాను. కానీ నవ్వుతూ గొంతు కోస్తారనుకోలేదు. అయితే డీసీసీ పదవి ఇవ్వకుంటే ఆ విషయం నాకు ముందే చెబితే బాగుండేది. సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడు అయితే చాలు పదవులు వస్తాయి. అయిదారు నియోజకవర్గాల్లో నా పేరు చెప్పినా కూడా చివరికి లిస్టులో నా పేరు లేదు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఇష్టం వచ్చినట్లు పార్టీలో పదవులు ఇవ్వడం ద్వారా నాలాంటి ఎంతో మందికి అన్యాయం జరుగుతోంది. నా తరువాత పార్టీలోకి వచ్చిన వారికి సైతం పదవులు వచ్చాయి. ఏడాదిన్నర కిందట కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తలుచుకుంటే నాకు కార్పొరేషన్ చైర్మన్ పదవి వచ్చేది.

కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తానని సైతం హామీ ఇచ్చారు. నా తరువాత 20 మందికి కార్పొరేషన్ పదవులు వచ్చాయని' ఆవేదన వ్యక్తం చేశారు.తనకు పదవి రాకపోవడానికి తన కులం, మరికొందరు అడ్డంకిగా మారారని గుమ్ముల మోహన్ రెడ్డి ఆరోపిస్తుండగా.. తన అనుచరుడికి డీసీసీ అధ్యక్ష పదవి రాకుండా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డే చేశారంటూ జిల్లాలో ప్రచారం జరుగుతోంది. తాను కాకుండా, తన కింద ఎవరూ ఎదగకుండా కోమటిరెడ్డి ఈ విధంగా చేశారని కొన్ని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి

# టూ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇళ్లు అద్దెకు ఇస్తే కేసులే

హైదరాబాద్, నవంబర్ 25, తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్మించి, పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ (2ఃఊఐ) ఇళ్ల దుర్వినియోగంపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. ఈ మేరకు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ లబ్ధిదారులకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వం కేటాయించిన ఈ ఇళ్లను లబ్ధిదారులు ఎవరైనా అమ్మకానికి పాల్పడితే.. వారిపై ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్ (ఖూ) యాక్ట్ ప్రకారం కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎండీ గౌతమ్ హెచ్చరించారు. దాంతో పాటు అటువంటి ఇళ్లను ప్రభుత్వం వెంటనే, ఎటువంటి పరిహారం లేకుండా స్వాధీనం చేసుకుంటుందని తెలిపారు. ఈ ఇళ్లు పేదల నివాస అవసరాల కోసం మాత్రమే ఇచ్చారని.. వాటిని అమ్ముకునే లేదా ఆర్థిక లాభం పొందే హక్కు లబ్ధిదారులకు లేదని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయంలో కేవలం అమ్మకాలు మాత్రమే కాకుండా.. వాటిని అద్దెకు ఇవ్వడం కూడా చట్ట విరుద్ధమేనని ఎండీ గౌతమ్ స్పష్టం చేశారు. ఒకవేళ లబ్ధిదారులు ఈ ఇళ్లను అద్దెకు ఇచ్చినట్లుగా తనిఖీల్లో తేలితే, వారికి ఇచ్చిన ఇంటి కేటాయింపును తక్షణమే రద్దు చేస్తామని వెల్లడించారు. ఈ ఇళ్లు లబ్ధిదారులు నివసించడానికి ఉద్దేశించినవి తప్ప.. వాటిని అద్దె వ్యాపార సాధనంగా మార్చుకోవడానికి కాదని అధికారులు స్పష్టం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల అక్రమ విక్రయాలు, అద్దెలపై అధికారులు ఇప్పటికే చర్యలు ప్రారంభించారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల అమ్మకాలు, అద్దెలపై అధికారులు సర్వే పూర్తి చేశారు. త్వరలోనే ఈ సర్వే కార్యక్రమాన్ని జిల్లాల పరిధిలో కూడా విస్తరిస్తామని ఎండీ గౌతమ్ తెలిపారు. ఈ సర్వేలో అత్యంతగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. కొల్లూరు, రాంపల్లి వంటి ప్రాంతాలలో ప్రభుత్వం ఉచితంగా నిర్మించి ఇచ్చిన ఇళ్లను కొందరు లబ్ధిదారులు గుట్టు చప్పుడు కాకుండా రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు విక్రయిస్తున్నట్లుగా అధికారులు గుర్తించారు. ఈ ఉల్లంఘనలు ప్రభుత్వ 'ప్రతి పేదవాడికి సొంత ఇల్లు' అనే లక్ష్యాన్ని దెబ్బతీయడమే కాక, వేలాది మంది నిజమైన పేదలకు అన్యాయం చేస్తున్నాయి.అందుకే, ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. ఖూ చట్టం వినియోగం, కేటాయించిన ఇళ్లను దుర్వినియోగం చేయకుండా అడ్డుకోవడానికి కఠినంగా వ్యవహరించాలని డిసైడ్ అయింది. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి అధికారులు సిద్ధమవుతున్నారు.

# రవిని పట్టించిన మెసేజ్

హైదరాబాద్, నవంబర్ 25, తెలుగు సినీ పైరసీలో సంచలనం సృష్టించిన ఐబొమ్మ రవి (ఇమంది రవి)ని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆరేళ్లలో కోట్లు సంపాదించిన రవి.. దేశ విదేశాల్లో ఏజెంట్లను, సర్వర్లను ఉపయోగించి పైరసీ సామ్రాజ్యాన్ని నడిపాడు. తనను పట్టుకోలేరని పోలీసులకు సవాల్ విసిరాడు. చివరకు.. ఒక ఈ-మెయిల్ లింక్ ఆధారంగా పోలీసులు నిఘా పెట్టి, రవి హైదరాబాద్‌కు వచ్చినట్లు నిర్ధారించుకున్నారు. మిత్రుడికి పంపిన 'మామా హైదరాబాద్ వచ్చా' అనే ఒకే ఒక్క మెసేజ్ ఆధారంగా కూకట్‌పల్లిలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం రవి పోలీసుల కస్టడీలో విచారణ ఎదుర్కొంటున్నాడు.. కానీ విదేశీ డేటా గురించి సమాధానాలు దాటవేస్తున్నాడు.తెలుగు సినీ పరిశ్రమలో కొన్నేళ్లుగా తీవ్ర చర్చకు దారితీసిన అంశం పైరసీ. ముఖ్యంగా కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమయ్యే పరిస్థితి నిర్మాతలకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. ఈ పైరసీ సామ్రాజ్యానికి రాజుగా.. ట్రెండ్ సెట్టర్‌గా వెలుగొందిన వ్యక్తే ఐబొమ్మ ఇమంది రవి. తెలుగు రాష్ట్రాల్లో సోషల్ మీడియాల ద్వారా.. అనధికార వెబ్‌సైట్ల ద్వారా ఈయన సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. కేవలం ఆరేళ్ల స్వల్ప వ్యవధిలో పైరసీ ద్వారా కోట్ల రూపాయల అక్రమ సంపదను కూడబెట్టాడు.సాంకేతిక పరిజ్ఞానంపై రవికి ఉన్న అపారమైన పట్టు.. అతన్ని సైబర్ నేరాల ప్రపంచంలో కింగ్‌మేకర్‌గా మార్చింది. తన పైరసీ కార్యకలాపాలను కేవలం దేశీయంగా కాకుండా.. అంతర్జాతీయ స్థాయిలో విస్తరించాడు. దేశ, విదేశాల్లో వందలాది మంది ఏజెంట్లను నియమించుకుని, ఒక పటిష్టమైన నెట్‌వర్క్‌ను రూపొందించాడు. అతడి పైరసీ వ్యాపారం గుట్టు విదేశాల్లోని సర్వర్లలో నిక్షిప్తమై ఉండేది. యునైటెడ్ కింగ్‌డమ్ (జఖ), కరేబియన్ దీవుల వంటి ప్రాంతాల నుంచి కూడా ఈ కార్యకలాపాలను నిర్వహించడానికి సిబ్బందిని ఏర్పాటు చేసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. డేటా అంతా విదేశాల్లో ఉండటం వలన, తనను పట్టుకోవడం పోలీసులకు అంత సులభం కాదనే ధీమాతో రవి ఉండేవాడు.వెబ్‌సైట్ పై నిఘా పెట్టిన సైబర్ క్రైమ్ పోలీసులకు.. ఆ వెబ్‌సైట్ నిర్వాహకుడు సవాల్ విసిరి మరింత ఆగ్రహాన్ని తెప్పించాడు. తమపై దృష్టి పెట్టడం ఆపాలని నేరుగా పోలీసులకే సవాల్ విసిరాడు. ఈ సవాల్‌ను స్వీకరించిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు, రవి కదలికలపై సుమారు మూడు నెలల పాటు అత్యంత గోప్యంగా నిఘా పెట్టారు.రవి ఎంతటి సాంకేతిక నిపుణుడైనా.. ఏదో ఒక ఆధారం వదిలేస్తాడనే సూత్రాన్ని పోలీసులు నమ్మారు. చివరకు.. ఒక కీలకమైన ఈ-మెయిల్ లింక్ ఆధారంగా నిందితుడి ఆచూకీని పసిగట్టారు. రవి.. ఈఆర్ ఇన్ఫోటెక్ అనే కంపెనీ పేరుతో డొమైన్‌లను కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ఈ డొమైన్ రిజిస్ట్రేషన్ల ద్వారా లభించిన ఫోన్ నంబరు ఆధారంగా.. రవి ఎవరెవరితో సంభాషిస్తున్నాడో, ఎలాంటి లావాదేవీలు చేస్తున్నాడో పోలీసులు విశ్లేషించడం మొదలుపెట్టారు.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. రవి ఎక్కువ సమయం విదేశాల్లోనే గడిపేవాడు. అరుదుగా హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఉన్న తన నివాసానికి వచ్చేవాడు. ఈ-మెయిల్ లింకుల ద్వారా పోలీసులు, రవికి నగరంలో ఉన్న అత్యంత సన్నిహితుడైన మిత్రుడిని గుర్తించారు. ఆ మిత్రుడి ఫోన్ నంబర్‌ను సేకరించి.. రవి హైదరాబాద్‌కు వచ్చినప్పుడల్లా తమకు సమాచారం అందేలా రహస్యంగా ఏర్పాటు చేసుకున్నారు.పోలీసుల వేట ఫలించింది. ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న రవి.. తన మిత్రుడికి ఒక మెసేజ్ పంపాడు. 'మామా హైదరాబాద్ వచ్చా.. అంటూ కూకట్‌పల్లిలోని తన ఇంటికి రావాలని స్నేహితుడిని ఆహ్వానించాడు. ఈ ఒక్క మెసేజ్ ద్వారా రవి నగరంలో ఉన్నట్లు కచ్చితంగా నిర్ధారించుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు, క్షణం ఆలస్యం చేయకుండా కూకట్‌పల్లిలోని నివాసానికి చేరుకుని అతడిని అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల విచారణలో రవి పొంతన లేని సమాధానాలు ఇస్తూ.. తన విదేశీ సర్వర్ల వివరాలు, సిబ్బంది గురించి అడిగిన ప్రతిసారీ సమాధానం దాటవేస్తున్నట్లు సమాచారం. అయితే.. తన పైరసీ వ్యాపారం ఏదో ఒక రోజు బయటపడుతుందని తనకు తెలుసని, కానీ ఇంత త్వరగా పట్టుబడతానని ఊహించలేదని మాత్రం పోలీసు అధికారులతో చెప్పినట్లు తెలిసింది. రవిని నాంపల్లి న్యాయస్థానంలో హాజరుపరచగా.. న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు. ప్రస్తుతం పోలీసులు రవిని ఐదు రోజుల కస్టడీకి తీసుకుని లోతుగా విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# కరీంనగర్ లో డీసీసీ రచ్చ...

కరీంనగర్, నవంబర్ 25, తెలంగాణ కాంగ్రెస్‌లో జిల్లా అధ్యక్షుల ప్రకటన అసంతృప్తికి ఆజ్యం పోస్తోంది. డీసీసీ పీఠం ఆశించి భంగపడ్డ నేతలంతా పార్టీ ముఖ్యనేతల తీరుపై రుసరుసలాడుతున్నారు. పార్టీని నమ్ముకుని పని చేస్తే ఇదా మాకు మిరిచ్చే గౌరవం అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ముఖ్యమైన సామాజిక వర్గాలను పక్కన పెట్టడం చర్చకు దారితీస్తోంది. పొలిటికల్ పార్టీలలో సామాజిక సమీకరణాలు చాలా కీలకం. అలాంటిది ఉత్తర తెలంగాణలో రాజకీయంగా చైతన్యం కలిగిన.. వెలమ సామాజిక వర్గానికి ఈసారి ఒక్క డీసీసీ కూడా దక్కకపోవడంపై చర్చ జరుగుతుంది. మొన్నటి వరకు నాలుగు జిల్లాలకు అంటే..వరంగల్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల డీసీసీ అధ్యక్షులు వెలమ సామాజికవర్గానికి చెందిన వారు ఉండే వారు. కానీ ఈసారి ఒక్క డీసీసీ పీఠం కూడా వెలమ వర్గానికి దక్కకపోవడంతో ఆ సామాజిక వర్గం నేతలు అసంతృప్తితో వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ, మహబూబాబాద్ డీసీసీల ఎంపికపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. జనగామ డీసీసీ పోస్టును గత ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జి ఝాన్సీరెడ్డి ఆశించారు. వీరిద్దరికి కాకుండా కొంతకాలంగా పాలిటిక్స్‌కు దూరంగా ఉంటున్న లకావత్ ధన్వంతికి జనగామ డీసీసీ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వడంపై కొందరు నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక మహబూబాబాద్ డీసీసీ ఆశించిన వెన్నం శ్రీకాంత్ రెడ్డికి కాకుండా మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ భార్య భూక్య ఉమాకు డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వడంపై వెన్నం వర్గం రగిలిపోతోంది.ఇక ఉమ్మడి కరీంనగర్‌లోని జగిత్యాల డీసీసీ పోస్టును బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే సంజయ్ తన వర్గానికి ఇప్పించుకోవాలనుకున్నారు. తన మద్దతు కూడా జువ్వాడి నర్సింగారావుకి ప్రకటించారు. కానీ మాజీమంత్రి జీవన్ రెడ్డి తన సీనియారిటీ అంతా ఉపయోగించి తన అనుచరుడు నందయ్యకు ఇప్పించుకున్నారు. దీంతో అటు సంజయ్..ఇటు జువ్వాడి ఇద్దరూ హర్ట్ అయినట్లు ప్రచారం జరుగుతోంది. పీసీసీ పెద్దల దగ్గర తన ఆవేదన వెళ్లగక్కారట ఎమ్మెల్యే సంజయ్.ఇక కరీంనగర్ డీసీసీ పదవిని కరీంనగర్ పార్లమెంట్ నుంచి పోటీ చేసిన వెలిచాల రాజేందర్ ఆశించారు. అయితే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు డీసీసీ పోస్ట్ ఇచ్చారు. ఎమ్మెల్యేలకు డీసీసీలుగా అవకాశం ఇవ్వము అని చెప్పి ఇప్పుడెలా ఇచ్చారని ప్రశ్నిస్తున్నారట వెలిచాల. మేడ్చల్ డీసీసీ పదవిలో మరోసారి తననే కొనసాగించాలని హరివర్ధన్‌రెడ్డి కోరారు. కానీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన వజ్రేష్ యాదవ్‌కే డీసీసీ పోస్ట్ ఇవ్వడంపై హరివర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. ఇక నల్లగొండ డీసీసీ పదవిని గుమ్మల మోహన్ రెడ్డి ఆశించారు. మోహన్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రధాన అనుచరులలో ఒకరు. అయితే జిల్లాలో మంత్రి చెప్పిన వారికి కాకుండా..పున్నా కైలాష్ నేతకు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా డీసీసీ ఆశించిన కంది శ్రీనివాస్ రెడ్డి కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారట.ఇక డీసీసీ దక్కిన వారిలో కూడా కొందరు అసంతృప్తితో ఉన్నారు. యాదవ కురుమ కోటాలో మంత్రి పదవి ఆశించిన బీర్ల అయిలయ్యకు..భువనగిరి డీసీసీ అధ్యక్ష పీఠం కట్టబెట్టారు. దీంతో తనను జిల్లాకే పరిమితం చేస్తున్నారనే అసహనంతో ఉన్నారట అయిలయ్య. మరో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ కూడా అసంతృప్తితో ఉన్నారట. కాంగ్రెస్ తరఫున గెలిచిన ఎంబీసీ ఎమ్మెల్యేల్లో తాను ఒక్కడినే ఉన్నానని..మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరుతుంటే మరోసారి పెద్దపల్లి జిల్లాకే డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేశారని నిరాశలో ఉన్నారట.అసంతృప్తులు, నిట్టూర్పులు ఇలా ఉంటే..ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ డీసీసీల ఎంపిక కోసం మొదట్లో పెట్టిన రూల్స్ అన్నీ బ్రేక్ అయ్యాయి. ఒక్క పోస్టుకు ఒక్కరే ఉండాలని చెబితే..5 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు కార్పొరేషన్ ఛైర్మన్లు, 12మంది పార్టీ వైస్ ప్రెసిడెంట్లకు డీసీసీలలో చోటు దక్కింది. గతంలో డీసీసీలుగా పని చేసిన వారు స్వచ్ఛందంగా తప్పుకోవాలనే నిబంధన పెట్టినా..నాగర్ కర్నూల్ డీసీసీగా కొనసాగుతున్న వంశీకృష్ణకే మరోసారి అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం డీసీసీలుగా ఉన్న వారి కుటుంబ సభ్యులకు నో ఛాన్స్ అని చెప్పారు. కానీ సిద్దిపేట జిల్లా డీసీసీ పోస్ట్‌ను..ఇప్పటి వరకు డీసీసీగా ఉన్న నర్సారెడ్డి కూతురు అంక్షారెడ్డికి ఇచ్చారు.ఇంకా మిరాకిల్ ఏంటంటే..డీసీసీ పోస్టుకు దరఖాస్తు కూడా చేయని శివసేనారెడ్డికి వనపర్తి జిల్లా పగ్గాలు కట్టబెట్టడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇలా ఎంపిక చేసేట్లు అయితే..ఏఐసీసీ పరిశీలకుల పర్యటనల పేరుతో హంగామా ఎందుకు చేశారంటూ ప్రశ్నిస్తున్నారు లీడర్లు. మొత్తం మీద డీసీసీల ఎంపిక కాంగ్రెస్ పెద్దలకు తలనొప్పిగా మారిందట. పంచాయితీ ఎన్నికల ముందు నేతల మధ్య విభేదాలు పార్టీకి నష్టం చేస్తాయని జిల్లా నేతలు ఆందోళన చెందుతున్నారు. ఈ ఇష్యూను హస్తం పార్టీ పెద్దలు ఎలా సాల్వ్ చేస్తారో చూడాలి.

# జీవన్ రెడ్డి ఫ్రస్టేషన్ మాములుగా లేదుగా



కరీంనగర్, నవంబర్ 25, తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకున్నారు. ఇక వేచి చూసి లాభం లేదని భావించిన పెద్దాయన వాయిస్ పెంచినట్లు కనపడుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒరిజినల్ కాంగ్రెస్ వారికి కాకుండా ఫిరాయింపుదారులకు మద్దతు ఇస్తున్నారంటూ జీవన్ రెడ్డి మండి పడ్డారు. తమకు పోటీ పక్క వాళ్లతో కాదని, ముఖ్యమంత్రి స్థాయి వారితో తమ పోటీ అని క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్ వాళ్లతో కాని అభివృద్ధి పక్క పార్టీ నుంచి వచ్చి చేస్తాడట అంటూ జగిత్యాల ఎమ్మెల్యే పై కూడా సంజీవ్ కుమార్ పై కూడా మండి పడ్డారు. అయితే తాను వీరితో పోటీ పడటం లేదని, తాను అడుగుతుంది ముఖ్యమంత్రిని మాత్రమేనని అన్నారుకాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉన్న జీవన్ రెడ్డిని పార్టీ గుర్తించలేదు. జీవన్ రెడ్డికి ఎలాంటి పదవులు లభించలేదు. దీర్ఘకాలంగా, పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా కాంగ్రెస్ జెండాను వదలకుండా పోరాడిన జీవన్ రెడ్డిని పక్కన పెట్టడంపై ఆయన వర్గం సీరియస్ గా ఉంది. కొన్ని దశాబ్దాలుగా ఆయన కాంగ్రెస్ లో కీలక నేతగా కొనసాగుతున్నారు. దాదాపు నలభై ఏళ్ల నుంచి ఆయన రాజకీయాల్లో ఉన్నారు. తొలుత టీడీపీ నుంచి ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమయినా తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఆయన కొనసాగుతున్నారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన సంజీవ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న నాటి నుంచి జీవన్ రెడ్డి లో అసహనం పెరిగింది. అసంతృప్తి బయటకు కక్కుతున్నా.ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పాటయి రెండేళ్లు కావస్తుండటం, తనకు ఎలాంటి పదవి ఇచ్చేందుకు రాష్ట్ర నాయకత్వం సుముఖంగా లేకపోవడం, హస్తిన నాయకత్వం కూడా పట్టించుకోకపోవడంతో పెద్దాయనలో ఫ్రస్టేషన్ పీక్స్ కు చేరుకుంది. అందుకే తరచూ జగిత్యాలకు వచ్చిన మంత్రుల ఎదుట కూడా ఆయన బరస్ట్ అవుతున్నారు. జీవన్ రెడ్డిని పదవి ఇస్తే జగిత్యాలలో మళ్లీ రెండు వర్గాలు ఏర్పడతాయని నాయకత్వం వెనుకంజ వేస్తున్నట్లు కనిపిస్తుంది. దీంతో జీవన్ రెడ్డి ఇక తాడో పేడో తేల్చుకోవడానికే సిద్ధమయినట్లు కనిపిస్తుంది. అందుకే నేరుగా ముఖ్యమంత్రిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం చూస్తుంటే త్వరలోనే ఆయన ఏదో ఒక కీలక నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తుంది.

# ఎకరం ఏకంగా రూ. 137.25 కోట్లు

హైదరాబాద్, నవంబర్ 25, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం బలంగా ఉందని నిరూపిస్తూ.. కోకాపేట నియోపోలిస్ భూముల వేలంలో రికార్డు ధరలు పలికాయి. హెచ్ఎండీఏ నిర్వహించిన ఈ వేలంలో ఎకరం భూమి అత్యధికంగా రూ. 137.25 కోట్లు పలికింది. ఔటర్ రింగ్ రోడ్డు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గరగా ఉండటం, అత్యాధునిక మౌలిక వసతులు, ఎన్ని ఫ్లోర్లయినా నిర్మించుకునే స్వేచ్ఛ వంటి కారణాల వల్ల ఈ ధరలు పెరిగాయి.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో.. ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం ఎంత వేగంగా దూసుకుపోతుందో చెప్పడానికి కోకాపేట నియోపోలిస్ లేఅవుట్‌లో జరిగిన తాజా భూముల వేలం ఒక చక్కని ఉదాహరణ. ఇటీవలి కాలంలో భూముల ధరలు రికార్డు స్థాయిని దాటి.. అంచనాలకు అందని విధంగా అమ్ముడుపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) నిర్వహించిన ఈ వేలంలో ఎకరం భూమి అత్యధికంగా రూ. 137.25 కోట్లు పలకడం రియల్ ఎస్టేట్ రంగం బలాన్ని సూచిస్తోంది.సాధారణంగా భూముల ధరలను పెంచే అంశాల్లో.. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి సదుపాయాలు మెరుగ్గా ఉండటం.. ప్రముఖ ఐటీ కేంద్రాలు, ఆర్థిక జిల్లాలు (ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్) , పారిశ్రామిక ప్రాంతాలకు దగ్గరగా ఉండటం.. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విధానాలు ఉన్నాయి. ఈ మూడు అంశాలు హైదరాబాద్ చుట్టూ ఉన్న ప్రాంతాల్లో బలంగా ఉన్నాయి. ముఖ్యంగా రాయదుర్గం, కోకాపేట వంటి ప్రాంతాలు ఐటీ హబ్‌లకు దగ్గరగా ఉండటం వల్ల భూముల విలువ ఊహించని విధంగా పెరుగుతోంది.ఇటీవల రాయదుర్గంలో జరిగిన మరో వేలంలో ఎకరం భూమి కనీస ధర రూ. 101 కోట్లుగా నిర్ణయిస్తే.. వేలంలో అది రూ. 177 కోట్లు పలికింది. ఈ పరిస్థితి రాష్ట్ర రాజధాని ప్రాంతంలో భూముల కోసం సంస్థలు ఎంత పోటీ పడుతున్నాయో స్పష్టం చేస్తోంది. కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్ ప్రాంతంలో భూములు రికార్డు ధర పలకడానికి బలమైన కారణాలు ఉన్నాయి. వాటిలో.. గ్లోబల్ స్టాండర్డ్స్ ఒకటి. హెచ్ఎండీఏ ఈ లేఅవుట్‌ను సుమారు రూ. 300 కోట్ల వ్యయంతో అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి చేసింది. 45 మీటర్ల వెడల్పైన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యాలు, ప్రత్యేక సైక్లింగ్ ట్రాక్‌లు వంటి అత్యాధునిక మౌలిక వసతులను కల్పించారు.ఇక్కడ ప్లాట్లను కొనుగోలు చేసిన వారికి ఆకాశమే హద్దుగా భవనాలను నిర్మించుకోవడానికి అనుమతులు ఇస్తున్నారు. దీనివల్ల బహుళ అంతస్తుల వాణిజ్య భవనాలు, నివాస సముదాయాలు నిర్మించేందుకు అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపుతాయి. కోకాపేట ప్రాంతం ఒకవైపు 'ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)'కు కేవలం 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతో నగరం చుట్టూ ఎక్కడికైనా త్వరగా చేరుకోవచ్చు. మరోవైపు రాయదుర్గం ఐటీ కంపెనీలు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కు చాలా దగ్గరగా ఉంది.మరో అంశం.. విమానాశ్రయానికి అనుసంధానం. అంతర్జాతీయ విమానాశ్రయం కేవలం 20 నిమిషాల్లో చేరుకునే సౌకర్యం ఉండటం వలన.. దేశ విదేశీ బడా కంపెనీలు తమ కేంద్రాలను ఇక్కడ ఏర్పాటు చేయడానికి ఉత్సాహం చూపిస్తున్నాయి. ఈ అన్ని కారణాల వల్ల కోకాపేట నియోపోలిస్ ప్లాట్‌లకు రికార్డు ధరలు పలికాయి. సర్వే నంబర్ 18 లోని 5.31 ఎకరాల భూమికి ఎకరానికి రూ. 137.25 కోట్ల ధర పలికింది.

# ఎమ్మెల్యే సోదరుడి ఆస్తులు అటాచ్ మెంట్

హైదరాబాద్, నవంబర్ 25, అక్రమ మైనింగ్, మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి యజమానిగా ఉన్న సంతోష్ శాండ్ అండ్ గ్రానైట్ సప్లై సంస్థకు చెందిన సుమారు రూ. 80.05 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైదరాబాద్ విభాగం జప్తు చేసింది. ఈ మేరకు ఈడీ కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది. సంతోష్ శాండ్ అండ్ గ్రానైట్ సప్లై సంస్థ తమకు కేటాయించిన క్వారీ పరిమితికి మించి తవ్వకాలు జరపడంతో పాటు, ప్రభుత్వానికి సంబంధించిన ఇతర భూముల్లోనూ అక్రమ మైనింగ్‌కు పాల్పడింది.దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లిందని అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో గూడెం మధుసూదన్‌రెడ్డిపై గతంలో కేసు నమోదైంది. పోలీసుల దర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం.. ఈ అక్రమ మైనింగ్ వల్ల రాయల్టీ రూపంలో ప్రభుత్వానికి రూ. 39.08 కోట్ల నష్టం వాటిల్లింది. అయితే నిందితులు ఈ అక్రమ కార్యకలాపాల ద్వారా సుమారు రూ. 300 కోట్లు లబ్ధి పొందారని వెల్లడైంది.
పోలీసుల దర్యాప్తు ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం (ఖఓఒం) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో గతంలోనే సోదాలు నిర్వహించి, కీలక ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకుంది. సంతోష్ శాండ్ అండ్ గ్రానైట్ సప్లై సంస్థకు కేటాయించిన మైనింగ్ లైసెన్సును మధుసూదన్‌రెడ్డి, జి. విక్రమ్‌రెడ్డి భాగస్వాములుగా ఉన్న జీవీఆర్ ఎంటర్‌ప్రైజెస్‌కు సబ్-కాంట్రాక్టుకు ఇచ్చారు.ఈ విధంగా లైసెన్సును బదిలీ చేయడం నిబంధనల ప్రకారం చెల్లదని ఈడీ పేర్కొంది. మైనింగ్ ఉత్పత్తుల అమ్మకాలు చాలావరకు నగదు రూపంలోనే జరిగాయని, తద్వారా అక్రమ ఆదాయాన్ని దాచిపెట్టినట్లు ఈడీ వెల్లడించింది. అక్రమ మైనింగ్ ద్వారా ఆర్జించిన సొమ్మును ఉపయోగించి మధుసూదన్‌రెడ్డి బినామీల పేర్ల మీద పెద్ద మొత్తంలో ఆస్తులను కొనుగోలు చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ నేరకు ఈడీ మొత్తం రూ. 80.05 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. ఇందులో స్థిరాస్తులు రూ. 78.93 కోట్లు, బినామీల పేర్ల మీద కొనుగోలు చేసిన 81 ఆస్తులు, చరాస్తులు రూ. 1.12 కోట్లు, నిందితుల పేర్లమీద ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లు కలిపి మొత్తం రూ. 80.05 కోట్లు సీజ్ చేశారు

## నేడు భారత రాజ్యంగం దినోత్సవం

## -భారత రాజ్యంగం వర్ధిల్లాలి

సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిన దేశం భారతదేశం. ఎందరో స్వాతంత్ర్యసమరయోధుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారత్‌గా అవతరించింది. ఆ తర్వాత ప్రతి స్వతంత్ర దేశానికి ఒక రాజ్యాంగం వుండాలి. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక వంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సౌర్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. కోట్లాదిమంది ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన దేశం కంటే ముందు అనేకదేశాలు రాజ్యాంగాలను రచించాయి. అయితే భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం. దీనికి కారణం... దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదివాసీలు, దళితులు, అణగారిన, పీడనకుగురైన వర్గాలు... తదితరులున్నారు. వీరి ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన ఒక సవాల్‌లాంటిదే. ఈ నేపథ్యంలో భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ సారధిగా డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటైంది. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఎంతగానో శ్రమించారు. రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించాలన్నది ఆయన ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపుదిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారతరాజ్యాంగం ఉన్నతవిలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. భారత రాజ్యాంగానికి 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ఆమోదం తెలిపింది. 2015లో అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నవంబర్ 26న ఏటా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మన దేశంలో ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకొంటున్నారు. 1949లో ఇదే రోజున భారత రాజ్యాంగానికి రాజ్యాంగ సభ ఆమోదం తెలిపింది. తర్వాత 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. నవంబర్ 26ను నేషనల్ లా డే లేదా సంవిధాన్ దివస్‌గానూ పిలుస్తారు. నేటికి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 74ఏళ్లు పూర్తవుతుంది. ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని నవంబర్ 19, 2015న భారత ప్రభుత్వం ప్రకటించింది. ముంబైలో అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఈ ప్రకటన చేశారు. 2015లో అంబేద్కర్ 125వ జయంతి వేడుకలను నిర్వహించారు.

## జగ్గయ్యపేట ఆర్టీసీ డిపోలో అద్దె బస్సుల డ్రైవర్ల ఆందోళన

## నిలిచిపోయిన అద్దె బస్సులు

జగ్గయ్యపేట ఆర్టీసీ డిపోలో అద్దె బస్సుల డ్రైవర్లు ఆందోళనకు దిగడం తో అద్దె బస్సులు నిలిచిపోయాయి. ఇద్దరు డ్రైవర్లపై దాడులు చేయడంతో 32 అద్దె బస్సుల సేవలు నిలిచిపోయాయి. ఆర్టీసీ బస్టాండ్ లో ఒకరిపై మరొకరు, ఆర్టీసీ డిపోలో మరొకరిపై రౌడీషీటర్, ఆటో డ్రైవర్లు దాడి చేసారు. దాడికి నిరసనగా

# నేడు జాతీయ పాల దినోత్సవం

## -భారతదేశ శ్వేత విప్లవ పితామహుడు

## డాక్టర్ వర్గీస్ కురియన్ జయంతి

పాలు యొక్క ప్రాముఖ్యతను మరియు దాని ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయడానికి నవంబర్ 26న జాతీయ పాల దినోత్సవాన్ని జరుపుకుంటారు. భారతదేశం అత్యధికంగా పాలను ఉత్పత్తి చేసే దేశం. పాలు మానవులు మాత్రమే కాకుండా జంతువులు కూడా తినే ఆహారం. 2014లో నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్, ఇండియన్ డైరీ అసోసియేషన్, మరియు 22 రాష్ట్ర స్థాయి పాల సమాఖ్యలు కలిసి నవంబర్ 26న భారతదేశ శ్వేత విప్లవ పితామహుడిగా పిలువబడే డాక్టర్ వర్గీస్ కురియన్ పుట్టినరోజును జాతీయ పాల దినోత్సవం గా జరుపుకోవాలని నిర్ణయించాయి. అందువల్ల మొదటి జాతీయ పాల దినోత్సవాన్ని 26 నవంబర్ 2014న జరుపుకున్నారు.డాక్టర్ వర్గీస్ కురియన్ ను భారతదేశంలో శ్వేత విప్లవ పితామహుడు అని పిలుస్తారు.ప్రపంచంలోనే అతిపెద్ద వ్యవసాయ కార్యక్రమంగా? పిలువబడే ఆపరేషన్ ఫ్లడ్ ద్వారా? ఆయన ప్రసిద్ధి చెందారు.అతను వివిధ రైతులు మరియు కార్మికులు నడుపుతున్న 30 సంస్థలను స్థాపించాడు .అమూల్ బ్రాండ్ స్థాపన విజయంలో? ఆయన కీలక పాత్ర పోషించారు .అతని ప్రయత్నాల వల్లనే భారతదేశం 1998లో అమెరికాను అధిగమించి అతిపెద్ద పాల ఉత్పత్తిదారుగా అవతరించింది.ఢిల్లీ మిల్క్ స్కీమ్ నిర్వహణకు , ధరలను సరిదిద్దడానికి కూడా ఆయన సహాయపడ్డారు. భారతదేశం తినదగిన నూనెలలో స్వయం సమృద్ధి సాధించడానికి కూడా ఆయన సహాయపడ్డారు.ఆయనను రామన్ మెగసెసే అవార్డు (1963), కృషి రత్న (1986), ప్రపంచ ఆహార బహుమతి (1989) వంటి అనేక అవార్డులతో సత్కరించారు .అతనికి భారతదేశ అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మశ్రీ (1965), పద్మభూషణ్ (1966), పద్మవిభూషణ్ (1999) అవార్డు ఇచ్చి కేంద్ర ప్రభుత్వం సత్కరించింది..ఆపరేషన్ ఫ్లడ్ జనవరి 13 , 1970 న ప్రారంభించబడింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద పాడి పరిశ్రమ అభివృద్ధి కార్యక్రమం.30 సంవత్సరాలలో ఈ ఆపరేషన్ భారతదేశంలో ప్రతి వ్యక్తికి రెట్టింపు పాలు అందుబాటులోకి రావడానికి సహాయపడింది, పాడి పరిశ్రమను భారతదేశంలో అతిపెద్ద స్వయం స్థిరమైన గ్రామీణ ఉపాధి జనరేటర్‌గా మార్చింది.ఈ ఆపరేషన్ రైతులకు వారు సృష్టించే వనరులపై ప్రత్యక్ష నియంత్రణను ఇచ్చింది, వారి స్వంత అభివృద్ధిని నిర్దేశించడంలో వారికి సహాయపడింది . ఇది సామూహిక ఉత్పత్తి ద్వారా మాత్రమే కాకుండా, ప్రజలచే ఉత్పత్తి చేయబడటం ద్వారా సాధించబడింది. దీనిని ఇప్పుడు "శ్వేత విప్లవం" అని కూడా పిలుస్తారు.ఒకటవ దశ లో(1970-1980) ప్రపంచ ఆహార కార్యక్రమం ద్వారా యూరోపియన్ యూనియన్ విరాళంగా ఇచ్చిన వెన్న నూనె మరియు వెన్న తీసిన పాల పొడి అమ్మకం ద్వారా నిధులు సమకూరాయి .రెండవ దశ లో(1981 నుండి 1985 వరకు) పాల షెడ్‌ల సంఖ్య 18 నుండి 136కి పెరిగింది, పాల దుకాణాలను దాదాపు 290 పట్టణ మార్కెట్లకు విస్తరించారు, 43,000 గ్రామ సహకార సంఘాలలో విస్తరించి ఉన్న 4,250,000 పాల ఉత్పత్తిదారులను కలిగి ఉన్న స్వయం సమృద్ధి వ్యవస్థను ఏర్పాటు చేశారు.మూడవ దశలో (1985-1996) పాడి పరిశ్రమ సహకార సంఘాల విస్తరణకు వీలు కల్పించింది మరియు కార్యక్రమానికి తుది మెరుగులు దిద్దింది. పెరుగుతున్న పాలను సేకరించడానికి మరియు మార్కెట్ చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కూడా ఇది బలోపేతం చేసింది. పాల ఉత్పత్తిని పెంచండం,గ్రామీణ ఆదాయాలను పెంచండం దీని లక్ష్యాలు. ఇది 2016-17లో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తిదారుగా అవతరించడానికి సహాయపడింది .

ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తిదారు, ప్రపంచ ఉత్పత్తిలో 22% వాటా కలిగి ఉంది.

# నుర్వే లిక్కర్ రాణివి నీ ఆస్తులు ఎక్కడివి ?

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పందించారు. నేను నీళ్ల నిరంజన్ రెడ్డి అని పిలిపించుకోలేదు, నువ్వే లిక్కర్ రాణి అని పిలిపించుకున్నావు. నువ్వు ఎత్తకపోతే బోనమే లేనట్టు, నువ్వు ఆడక పోతే బతుకమ్మే లేనట్టు దురహంకారంతో ప్రవర్తిస్తున్నావని మండిపడ్డారు. ఓట్ల కోసం తండాల్లో తిరుగుతుంటే, మీ కేసీఆర్ బిడ్డ సారా దందా చేస్తే ఏం కాదు కానీ మేము సారా కాస్తే అరెస్టు చేయిస్తారా అని నన్ను లంబాడా మహిళలు నిలదీశారు. కేసీఆర్ కూతురు కాబట్టే నీకు ఇంకా గౌరవం ఇస్తూ మాట్లాడుతున్నాము, ఆ గౌరవాన్ని నువ్వు కాపాడుకోవడం లేదు. మేము కేసీఆర్ కి మంచి పేరు తెస్తుంటే, నువ్వు ఆయనను మానసికంగా వేధిస్తున్నావు . ఎవరిని సంతోషపెట్టడానికి కవిత నాపై ఆరోపణలు చేస్తుంది. నీ అహంకారం, నీ చర్యలు కేసీఆర్ ఓటమికి ప్రధాన కారణమయ్యాయని అన్నారు. నాకు ఒక్క వ్యవసాయ క్షేత్రం మాత్రమే ఉంది, నీకు గండిపేటలో విలాసవంతమైన ఫామ్ హౌస్ లేదా? అన్ని పైసలు నీకు ఎక్కడివి? తండ్రి వయసు ఉన్న ఎమ్మెల్యే లను ఇంటికి పిలిపించుకుని, జాగృతిలో చేరాలని అడిగి, ఒప్పుకోని నా లాంటి వాళ్ల మీద ఆరోపణలు వేస్తున్నావని అయన ఆరోపించారు.

## ముగిసిన అమ్మవారి బ్రహ్మోత్సవాలు

## పద్మ పుష్కరణిలో పుణ్య స్థానాలు ఆచరించిన వేలాది భక్తులు

తిరుపతి శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిసాయి. ఉదయం అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో పంచమి తీర్థ చక్రస్నాన మహోత్సవం ప్రారంభం అయింది. పద్మ సరోవరంలో అమ్మవారి చక్రస్నాన మహోత్సవం నిర్వహించారు. తిరుమల శ్రీవారి ఆలయం నుండి అమ్మవారికి పసుపు కుంకుమ చీర గాజుల సారే అందించారు. ప్రతి ఏటా అమ్మవారికి శ్రీనివాసుడు సాంప్రదాయ బద్ధంగా సారే పంపుతున్నాడు. అమ్మవారి సారెను టీటీడి అధికారులు గజరాజుపై ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేర్చాడు. పసుపు మండపంవద్ద అమ్మవారికి స్నపన తిరుమంజనం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపధ్యంలో వేలాది భక్తులు పద్మ పుష్కరణిలో పుణ్య స్థానాలు ఆచరించారు. పోలీసులు పంచమి తీర్థ చక్రస్నాన మహోత్సవానికి భారీగా భద్రత చర్యలు చేపట్టారు.

## డిజిటల్ భద్రతపై సజ్జనార్ హెచ్చరిక:

## ఆన్‌లైన్ వలల్లో జాగ్రత్త



హైదరాబాద్ డిజిటల్ భద్రతపై సజ్జనార్ హెచ్చరిక ఆన్‌లైన్ వలల్లో జాగ్రత్త. హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ డిజిటల్ భద్రతపై ప్రజలను అప్రమత్తం చేశారు. వ్యక్తిగత డేటా దుర్వినియోగం దేశవ్యాప్తంగా పెద్ద ముప్పుగా మారిందని, ఆన్‌లైన్‌లో ఉచిత కంటెంట్ పేరిట వచ్చే లింకులు సైబర్ నేరగాళ్ల వలలని ఆయన హెచ్చరించారు. తన ఎక్స్ అకౌంట్ ద్వారా వరుస పోస్టులు చేస్తూ, డబ్బు కంటే వ్యక్తిగత డేటాయే విలువైన ఆస్తి అని, అది దొంగిలించ బడితే తిరిగి పొందటం అసాధ్యమని స్పష్టం చేశారు.

## ఇసుక రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు



తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని రావులపాడు గ్రామ స్వర్ణముఖి నది నుండి అక్రమ ఇసుక రవాణాను గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రతినిత్యం అక్రమ ఇసుక రవాణా అవుతుంది. రావులపాడు స్వర్ణముఖి నది నుండి శ్రీకాళహస్తికి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నా అధికారులు న్న చోద్యం చూస్తున్నరని వారన్నారు. దాంతో ఎవరైతే మాకేంటి లే అనే లెక్కలో ఇసుక మాఫియా చెలరేగిపోతోంది. వీళ్ళ అక్రమ రవాణాను చూసి చూసి విసుగెత్తుపోయి రావులపాడు గ్రామస్తులు ట్రాక్టరలను అడ్డుకున్నారు.

## పెయింటింగ్ డబ్బాలు పేలుడు ,ఇద్దరికి తీవ్ర గాయాలు

ధర్మవరం లో పెయింటింగ్ డబ్బాలు పేలుడు కలకలం రేపాయి. ఘటనలో ఒకరి చేతివేళ్లు రలి తెగి పడ్డయి. పెయింటింగ్ డబ్బాలు ఓపెన్ చేయగానే బ్లాస్టింగ్ ఇద్దరికి గాయాలు అయ్యాయి. ర్మవరం సాయిబాబా ఆలయం సమీపంలో బొమ్మలు తయారీ చేస్తుండగా వేలుడు సంభవించింది. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

## నేడు జాతీయ న్యాయ దినోత్సవం

భారతదేశంలో జాతీయ న్యాయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 26 న జరుపుకుంటారు. 1979 లో నాటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతి సంవత్సరం నవంబర్ 26 న నేషనల్ లా డే నిర్వహించాలని ప్రకటించారు . 1949లో భారత రాజ్యాంగ కమిటి రాజ్యాంగ ముసాయిదాను చేపట్టింది. కమిటీ సభ్యులు 1949 నవంబరు 26 వ తేదీన తొలి ముసాయిదా ప్రతులపై సంతకాలు చేశారు. అది 1950 జనవరి 26 వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. రాజ్యాంగ మౌలిక లక్ష్యం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడం, కాబట్టి రాజ్యాంగ ముసాయిదా ప్రతుల తొలి సంతకాల రోజైన నవంబరు 26 తేదిని జాతీయ న్యాయదినోత్సవముగా ఎంచుకున్నారు. ఈ దినోత్సవము నాడు న్యాయవాదులు సమావేశమై న్యాయాన్ని కాపాడుతామని న్యాయ ప్రతిజ్ఞ చేస్తారు

## పోలీసులపై ఆగంతకుడి దాడి.

తాడేపల్లిగూడెం పోలీస్ ఐలాండ్ సెంటర్లో అగంతకుడు వీరంగం సృష్టించాడు. ట్రాఫిక్ పోలీసులపై చాకు, రాళ్ళుతో దాడి చేసాడు. ఘటనలో ఏఎస్సై, కానిస్టేబుల్ లకు గాయాలు అయ్యాయి. పోలీసులకు తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందించారు. స్థానికులు దాడి చేసిన వ్యక్తిని పట్టుకున్నారు. పోలీసులు తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్ స్టేషన్ కి తరలించారు.

## డ్రైన్ నిర్మాణ పనులకు ఎంపి శంకుస్థాపన

విజయవాడలో రూ.93.08 లక్షలతో అభివృద్ధి పనులకు ఎంపీ కేశినేని శివనాథ్ శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి వర్షపు నీటి డ్రైను నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. తూర్పు నియోజకవర్గం 8వ డివిజన్ లోని మెట్రోపాలిటన్ హోటల్ వద్ద శంకుస్థాపన జరిగింది.ఏంపి మాట్లాడుతూ అమరావతి తో పాటువిజయవాడవేగంగాఅభివృద్ధిచెందు తుంది. విజయవాడ అభివృద్ధికి 2 వేల కోట్ల నిధులు అవసరం అవుతాయని అంచనా . విజయవాడ అభివృద్ధికి సంబంధించి త్వరలో డిపిఆర్ సిద్దం అవుతోందని అన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ విజయవాడలో వర్షపు నీరు నిల్వ వుండకుండా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేస్తున్నాము. విజయవాడను పూర్తి స్థాయిలో 2029 కల్లా అభివృద్ధి చేస్తామని అన్నారు.

## నంద్యాల ఐఎంఏ కు ఉత్తమ శాఖ పురస్కారం

## ఉత్తమ అధ్యక్షుడిగా డాక్టర్ మధుసూదనరావు

నంద్యాల ఐ.ఎం.ఏ. గత సంవత్సర కాలంలో చేసిన కార్యక్రమాలకు రాజంపేటలో జరిగిన 67వ ఆంధ్ర ప్రదేశ్ ఐఎంఏ రాష్ట్ర సదస్సులో ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దిలీప్ బానుశాలి నాలుగు పురస్కారాలు అందజేశారు. మీడియం బ్రాంచ్ విభాగంలో నంద్యాల ఐఎంఏ కు ఉత్తమ శాఖ పురస్కారం, ఉత్తమ అధ్యక్షులుగా డాక్టర్ మధుసూదన రావు, ఉత్తమ సామాజిక సేవల పురస్కారం నంద్యాల ఐఎంఏ మహిళా విభాగానికి దక్కింది. ఐఎంఏ ప్రాంతీయ వైద్య వైజ్ఞానిక సదస్సు నంద్యాల ఐఎంఏ నిర్వహించినందుకు మరొక పురస్కారం అందజేశారు. ఈ పురస్కారాలను గత సంవత్సర కాలంగా నంద్యాల ఐఎంఏ అధ్యక్షులుగా పనిచేసిన డాక్టర్ మధుసూదనరావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ సహదేవుడు,ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ వినోద్ కుమార్ లు కలిసి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ ,డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో నంద్యాల ఐఎంఏ ద్వారా సామాజిక సేవలు, నిరంతర వైద్య విద్యా సదస్సులు, విద్యార్థి అవగాహన సదస్సులు, కళాశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు మొత్తం 146 కార్యక్రమాలు నిర్వహించామని వాటికి రాష్ట్ర ఐ ఎం ఎ గుర్తించి ఈ పురస్కారాలకు అవార్డ్స్ కమిటీ ఎంపిక చేసిందని అన్నారు.భవిష్యత్తులో కూడా నంద్యాల ఐఎంఏ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పురస్కారాలు అందుకున్న వారిని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి,నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ మహమ్మద్ రఫీ, సీనియర్ సభ్యులు డాక్టర్ సహదేవుడు తదితరులు అభినందనలు తెలిపారు.

## కరుణ హాస్పటల్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

కాకినాడ క్రిస్టియన్ మెడికల్ అగ్రహారం హాస్పిటల్ పిఠాపురం, ఎటర్నల్ లైఫ్ మినిస్టర్స్ తో ఇంద్ర పాలెం ముసలమ్మ తల్లి గుడి దగ్గర స్థానిక కరుణ హాస్పటల్ లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ వి. వెంకట్రావు మీడియా తో మాట్లాడుతూ కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ ఇంద్రపాలెం గ్రామంలో ది ఐ ఈజ్ ది లాంప్ ఆఫ్ ది బాడీ ఎటర్నల్ లైఫ్ మినిస్టర్స్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ మెడికల్ సెంటర్ (సి. ఎమ్.సి.) అగ్రహారం హాస్పిటల్, పిఠాపురం వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నవంబర్ 25 ఉదయం9నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు.కరుణ హాస్పిటల్ లో జరిగింది. ఈ శిబిరంలో అన్ని రకాల కంటి సమస్యలు చూసాం. ను. ఉచితంగా కంటి పరీక్షలు జరిపి, మందులు ఇచ్చామని అన్నారు. అవసరమయినవారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తున్నాం. రెటీనా సమస్యలు, కొయ్య కండ, కంటి శుక్లాలు, ఇన్ఫెక్షన్లు, చూపు మందగించుట మొదలగునవి చూసామని అన్నారు. ఈ శిబిరములో ఎటర్నల్ లైఫ్ మినిస్టర్స్ ఆర్గనైజర్ జె జి . ప్రకాశ్ ,పి జాన్ మూడి, ఎటర్నల్ లైఫ్ మినిస్టరీస్ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం

కడప ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి మంగళ వారం,శుక్రవారం, ఆదివారం రోజున శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి గుడి చుట్టూ ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. మంగళవారం రోజు భక్తుల తో రథోత్సవంను నిర్వహించారు,ఈ అవకాశాన్ని భక్తులందరూ ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో పవన్ పూజారి, పూజారి మిథున్,సిబ్బంది గురుప్రసాద్, చిన్న సుబ్బారాయుడు,భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలి

### ఆర్జీ3 ఓసీ1 లో జేఏసీగా నిరసలు

### బుధవారం కలెక్టరేట్, సింగరేణి జియం కార్యాలయాలలో నిరసనలో పాల్గొనండి

### -ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్

కమాన్ పూర్ నవంబర్ 25. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చడానికి నిరసిస్తూ ఆర్జీ3 ఓసి1 సైట్ ఆఫీస్ లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ అధ్యక్షతన ఏఐటియుసి, టీబీజీకేఎస్, సిఐటియు కార్మిక సంఘాలు నాయకులు జేఏసీగా ఉద్యోగులతో నల్ల జెండాలు ప్రదర్శించి నాలుగు లేబర్ కోడుల పత్రాలను కాల్చి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలని గని మేనేజర్ రావుల పాపయ్యకు ఉద్యోగులతో కలిసి మెమొరాండం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు ప్రవీణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సలీం, రామచంద్రరావు నాగరాజు, రమేష్, రాజన్న, ఏఐటియూసి నాయకులు డిటి రావు, మల్లేష్ యాదవ్, టీబీజీకేఎస్ నాయకులు నాగెల్లి సాంబయ్య, పింగిలి సంపత్ రెడ్డి, అల్లం తిరుపతి, సిఐటియు నాయకులు గని ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణ ప్రాంతాల్లో చీరెలు లేవు వడ్డీలేని రుణాలు లేవు హరీష్ రావు



సిద్దిపేట నియోజక వర్గ స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.
ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతూ కెసిఆర్ ప్రతి బతుకమ్మకి 18ఏండ్లు నిండిన కోటి 30వేల మహిళలకు చీరెలు అందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్ హెచ్ జీ గ్రూప్ లో ఉన్న సుమారు 40లక్షల మందికి మాత్రమే చీరెలు ఇస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో మూడు లక్షల 83వేల మంది మహిళలు ఉంటే లక్ష 99వేల మందికి మాత్రమే చీరెలు ఇస్తున్నారు. ఒక్క ఏడాది కి మాత్రమే చీరే ఇచ్చి సారే పెట్టిన అంటున్నారు ఒక్క చీర ఇచ్చాను ఇగ సర్పంచ్ ఎన్నికల్లో ఆడోళ్ళంత ఓట్లు గుద్దుండ్రి అని రేవంత్ రెడ్డి అంటున్నాడని అన్నారు.
రేవంత్ రెడ్డి ఇస్తానాన్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు 2500 సంగతి ఏందీ, రెండేళ్లలో 60వేలు ఇచ్చి సారే పెట్టాలి రెండు చీరలు ఇస్తామని ఒకటే ఇచ్చిన నీకు మహిళలు ఎందుకు ఓటేయ్యాలి. పట్టణ ప్రాంతాల్లో చీరెలు లేవు వడ్డీలేని రుణాలు లేవు, పట్టణం లో ఎన్నికలు లేవు కాబట్టి చీరలు లేవు వడ్డీ లేని రుణాలు లేవు, మహిళ సంఘాలు 25వేల కోట్ల రుణాలు తీసుకుంటే 5వేల కోట్లకు మాత్రమే వడ్డీలేని రుణం వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం 20పైసలు ఇస్తూ 80పైసలు ఎగబడుతుంది మొత్తం డబ్బులకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. గతం లో స్త్రీ నిది కింద రుణాలు ఇచ్చాము.. ఇప్పుడు స్త్రీ నిది వడ్డీ ఋణం ఇవ్వడం లేదు, స్త్రీ నిధికి కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వాలనీ డిమాండ్ చేస్తున్న మీ పక్షాన అసెంబ్లీ లో కూడా మాట్లాడుతా. ఆశ పెట్టడం ఆయాస పెట్టడం మభ్య పెట్టడం మోసం చేయడం ఈ ముఖ్య మంత్రి కి అలవాటు గా మారిందని మండిపడ్డారు.

# స్వయం సహాయక సంఘాలకు రుణాల పంపిణీ.

### మహిళల వ్యాపార విస్తరణకు పునాది ఎస్ జి ఎచ్ గ్రూపులకు భారీ రుణాల మంజూరు.

### వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్, టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/సంగారెడ్డి పట్టణంలోని పాత జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు,సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన ఎస్ జి ఎచ్ గ్రూపులకు రూ: 314.31 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలు పండగ వాతావరణంలో విజయవంతమయ్యాయని, మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఎస్ జి ఎచ్ గ్రూపుల మహిళలు ఇందిరమ్మ చీరల పంపిణీలో కీలక పాత్ర పోషించారని తెలిపారు,గతంలో జిల్లాలో 150కి పైగా కొత్త ఎంటర్ప్రైజ్‌లు స్థాపించబడినట్లు తెలిపారు. సంగారెడ్డిలో పరిశ్రమలు, వ్యవసాయం, హార్టికల్చర్ రంగాల్లో ఉన్న అవకాశాలను సమిష్టి తత్వంతో వినియోగించుకోవాలని సూచించారు.ప్రభుత్వ పథకాలపై ప్రతి మహిళా సభ్యురాలికి అవగాహన అవసరమని, అర్హులు వాటిని సద్వినియోగం చేసుకుంటే కుటుంబ ఆర్థిక స్థితిగతులు మాత్రమే కాకుండా సామాజిక ప్రగతి కూడా సాధ్యమవుతుందన్నారు. మహిళల కోసం సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, యూనిఫాం స్టిచింగ్ యూనిట్లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం మంజూరు చేస్తోందని గుర్తుచేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి నినాదంతో వ్యాపార రంగంలో మహిళలను ప్రోత్సహిస్తూ వ్యాపారాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.

మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా ఉండాలని, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో మహిళ ఆర్థిక ప్రగతిని ప్రోత్సహిస్తుందని తెలిపారు.

ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.మహిళలు వ్యాపారరంగంలో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని, వడ్డీ లేని రుణాలు అందించడం ద్వారా మహిళలను ఆర్థికంగా బలపర్చే దిశగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు,ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఓ జ్యోతి, అదనపు డిఆర్డిఓ సూర్యారావు , ఆత్మ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్, ఇంచార్జ్ కలెక్టర్.

## వేములవాడ మూల వాగు పై మూడవ బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మంగళవారం రోజున వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగర్వాల్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ దక్షిణ భాగంలో భారీ యంత్రాలతో చేస్తున్న పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

అలాగే వేములవాడ మూల వాగు పై నిర్మిస్తున్న నూతన మూడవ బ్రిడ్జి పనులను, వేములవాడ రాజన్న ప్రధాన ఆలయం నుండి తిప్పాపూర్ బస్టాండ్ వరకు నిర్మిస్తున్న రోడ్డు, డ్రైనేజీ పనులను పరిశీలించారు.



భీమేశ్వర ఆలయంలో భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. షవర్లు, కల్యాణ కట్ట, క్యూలైన్లను పరిశీలించి, ఆలయ ఈవో, ఇంజనీరింగ్ అధికారులకు ప్రభుత్వ విప్, ఇన్చార్జి కలెక్టర్ పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డిఓ రాదాబాయి, రాజన్న ఆలయ ఈవో రమాదేవి, వేములవాడ అర్బన్ తహసిల్దార్ విజయప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని ఆపివేయాలి.

## వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మంగళవారం రోజున వేములవాడ పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ పత్రిక ప్రకటన విడుదల చేస్తూ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగర్వాల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సందర్శనకు వెళ్ళినప్పుడు వారు నిలుచున్న చోటనే స్థలము కృంగిపోయి బెడ్డు కూలడం జరిగిందని, అటువంటి నాణ్యత లేని నిర్మాణాలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మళ్లీ అదే నాణ్యతలేని కట్టడాల మీద డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని బిజెపి పార్టీ పక్షాన దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే నాణ్యతలేని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కట్టడాలను పూర్తిగా కూల్చివేసి నూతన నిర్మాణాలు చేపట్టి పేద ప్రజలకు అందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నాణ్యత లేని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి పేద ప్రజలకు ఇస్తే జరగరానిది ఏదైనా జరుగుతే ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ ఎవరు అని ఆయన ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన తర్వాత ప్రజలకు ఏమైనా హాని జరిగితే పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది మరియు అధికారులే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు.

# వేములవాడ భీమేశ్వర ఆలయంలో ప్రభుత్వ విప్ ఆది ప్రత్యేక పూజలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజ స్వామి దేవస్థానానికి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని మంగళవారం రోజున వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగర్వాల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇరువురు కోడె మొక్కులు చెల్లించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఇరువురికి వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ ఈవో రమాదేవి అతిథులకు శేష వస్త్రం కప్పి స్వామివారి లడ్డు ప్రసాదం అందజేశారు.



తదనంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసిన కోడెల క్యూ లైన్లు, ఉచిత దర్శనం క్యూలైన్లు, 300 రూపాయల ప్రత్యేక దర్శనం, అభిషేకం క్యూలైన్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయుటకు సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రోడ్డి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కూరగాయల కొమురయ్య, చిలుకా రమేష్, పుల్కం రాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కేంద్రం అభివృద్ధి నుంచి కనుమరుగవుతుందని మర్పల్లి,బి ఆర్ ఎస్ నాయకులుతీవ్ర ఆవేదన





**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 25(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** వికారాబాద్ జిల్లా కేంద్రానికి రావాల్సిన ముఖ్యమైన విద్యా సంస్థలు, అభివృద్ధి కార్యక్రమాలు వరుసగా కొడంగల్ వైపు మళ్లిపోవడం ప్రజల్లో తీవ్ర ఆవేదనతో పాటు ఆగ్రహాన్నీ రేకెత్తిస్తోంది అని మర్పల్లి మండల్ బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డి అశోక్ ,రమేష్ మిత్ర,ఆవేదన వ్యక్తపరిచారు.జిల్లా కేంద్రంలో ఏర్పాటు కావాల్సిన నవోదయ విద్యాలయం, సైనిక్ స్కూల్,వంటి ప్రతిష్టాత్మక సంస్థలను కొడంగల్‌కు తరలించడం వికారాబాద్ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.వెనుకబడ్డ జిల్లాగా గుర్తింపు పొందిన వికారాబాద్ కేంద్ర అభివృద్ధి మరింత దూరమవుతున్నట్లు కనిపిస్తోంది లి. నర్సింగ్ కాలేజీ, స్కిల్ డెవలప్మెంట్ కాలేజ్, జేఎన్టీయూ కాలేజీపట్టణ రింగ్‌రోడ్‌లిఇతర కీలక అభివృద్ధి సంస్థలు జిల్లా కేంద్రాన్ని వదిలి కొడంగల్‌లోనే ఏర్పాటు అవ్వడం ప్రజలలో తీవ్ర నిరాశను కలిగిస్తోంది.అలాగే చాలా ఏళ్లుగా ప్రజలు కోరుతున్న రోడ్డు రవాణా సదుపాయాలు, కొత్త రహదారులు కూడా వికారాబాద్‌ను పక్కనబెట్టి కొడంగల్ వైపునకే మళ్లించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా భవిష్యత్తు మరింత చీకటి దిశలోకి వెళ్తుందనే భయం ప్రజల్లో పెరుగుతోంది.

వికారాబాద్ ప్రజలు ఎంతో కష్టపడి సాధించిన జిల్లా ఇప్పుడు అభివృద్ధి అవకాశాలను వరుసగా కోల్పోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.ఈ పరిస్థితుల్లో, వికారాబాద్ పట్టణ ప్రజలు జిల్లా అభివృద్ధి కోసం ఉద్యమ కార్యాచరణ చేపట్టాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు.

త్వరలోనే ఒక అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసి, తెలంగాణ ఉద్యమ శైలిలో బందులు, ఆందోళనలు, ప్రతిఘటన కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.ఇది ఇలా ఉండగా, వికారాబాద్ నియోజకవర్గ ప్రజలు లిగౌరవనీయ తెలంగాణ శాసనసభా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఇప్పుడైనా వికారాబాద్ జిల్లా గురించి ఆలోచించాలని జిల్లా కేంద్రంలో పైన తెలిపిన వన్నీ ఉంటే బాగుంటుందని తెలిపారు

జిల్లా కేంద్ర అభివృద్ధి కోసం తక్షణ చర్యలు తీసుకుని, అభివృద్ధి సంస్థలను వికారాబాద్ కేంద్రానికి తీసుకురావడానికి ఆయన శాసనసభ్యులతో కలిసి ముందడుగు వేయాలని కోరుతున్నారు.

జిల్లాలో జరగబోయే ఉద్యమాలను నివారించాలంటే, ప్రజల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉన్నదని వారు సూచిస్తున్నారు.

చివరగా ప్రజలు వ్యంగ్యంగా ఇలా వ్యాఖ్యానిస్తున్నారుఇంకా ఏం మిగిలిందిఒక్క కలెక్టర్ కార్యాలయాన్ని కూడా కొడంగల్‌కు తరలిస్తే పూర్తవుతుంది అని బి ఆర్ ఎస్ నాయకులు మండిపడ్డారు ఇలా జిల్లా కేంద్రాన్ని చులకనగా చేస్తే ఊరుకునేది లేదని ప్రజా గర్జ నైప్రభుత్వాన్ని నిలదీసే సమయం త్వరలో ఉందని టిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల్ బి ఆర్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ డి అశోక్, జి అశోక్ ఎండి షఫీ ,శ్రీనివాస్ ఆ వేదనవ్యక్తపరిచారు

# పల్లె ప్రజలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం మొగుళ్లపల్లి మండలంలో పర్యటించి ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ఏరియా ఆఫీసర్ యాప్‌లో భాగంగా నర్సరీ, పల్లె ప్రకృతి వనం, పొన్నాల లక్ష్మీ వ్యవసాయ క్షేత్రంలో కొబ్బరి మొక్కలు పెంపకం పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి, అక్కడ చేపట్టిన మొక్కల సంరక్షణ, పరిశుభ్రత పనులను పరిశీలించారు. అనంతరం పొన్నాల లక్ష్మీ వ్యవసాయ పొలంలో ఉపాధి హామీ పథకం కింద నాటిన 70 కొబ్బరి మొక్కల పెంపకాన్ని పరిశీలించి, మొక్కల పెరుగుదల, నీటి సదుపాయం, రక్షణ చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్వహణకు ప్రతి నెల 900 రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. నాటిన మొక్కలు చక్కగా పెరిగేలా సంరక్షణ చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ పనులు నాణ్యతతో, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో డిఆర్డీఓ బాలకృష్ణ, ఏపీఓ సునీత, టీసీ రాము, టిఏ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తాం.

## కలెక్టర్ రాహుల్ శర్మ




జయశంకర్ భూపాలపల్లి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం ద్వారా వడ్డీలేని రుణాలు మంజూరు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఏప్రిల్ 2024 నుండి మార్చి 2025 వరకు జిల్లాలో మొత్తం 6037 స్వయం సహాయక సంఘాలకు రూ.221.73 కోట్ల వడ్డీలేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. .అలాగే 6107 మహిళా సంఘాల సభ్యులకు 3.20.కోట్లు వడ్డీ లేని రుణాలు అందించనున్నారు.జిల్లా వ్యాప్తంగా మహిళా సంఘాలకు భారీ స్థాయిలో ఆర్థిక సహకారం అందించబడిందని కలెక్టర్ తెలిపారు. ఈ వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమం మంగళవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై రుణాల పంపిణీ చేయనున్నారని పేర్కొన్నారు.మహిళా సంఘ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి కార్యక్రమాలు, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చేసుకొని కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమ ఏర్పాటు, సభ నిర్వహణ, మహిళల హాజరు తదితర అంశాలపై సంబంధిత అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు.

# వందేమాతరం సామూహిక గీతాలాపన



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 25** మందమర్రి పట్టణ కేంద్రంలో జాతీయ గేయం వందేమాతరం 150 సంవత్సరాల ప్రత్యేక ఉత్సవాలను సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న నేపత్యంలో దేశ ప్రధాని శ్రీ నరేంద్రమోదీ పిలుపుతో భారతీయ జనతా పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో జాతీయ గీతం సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బియ్యాల సతీష్ రావు మరియు బిజెపి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, అందుగుల శ్రీనివాస్ లు పాఠశాల విద్యార్థులు, ప్రజలతో కలిసి సామూహిక వందేమాతర గేయం గీతాలాపన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలను 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా నిర్వహించాలని దేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చారన్నారు. వందేమతరానికి 150 ఏళ్ల మహోన్నత చరిత్ర కలిగి ఉందనీ, బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం వందేమాతరం, 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారన్నారు, ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగులోకి వచ్చిందనీ, ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడిందన్నారు, ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా ఏర్పడిందని చెప్తూ, భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న సమయంలో, జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతర గేయం, మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చి వేసిందన్నారు, జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించిందని, ఆ తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారిందని, 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ది వి దీక్షితులు, మల్యాల రాజమల్లు, రోడ్డ మోహన్, దార రవి సాగర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కర్రవుల వినయ్, పట్టణ ఉపాధ్యక్షులు శనివారం శ్రీనివాస్. గాదె రాములు, కొంతం రాజు. రంజిత్. కళ్యాణం శ్రీనివాస్. శేఖర్, శంకర్, .రమేష్. మల్లేశ్. శ్రీధర్. ప్రవీణ్ వ్యాపార సంఘ నాయకులు . ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక వందేమాతర గీతాలపన



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వందేమాతరం 150 జిల్లా కన్వీనర్ పవన్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా బైపాస్ లోని శివాజీ చౌక్ లో సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి గారు సంగారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి గారు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ శ్రీ బంకిం చంద్ర చటర్జీ గారు రచించి న ఈ గేయం మన దేశ స్వాతంత్ర పోరాటంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రణ నినాదం లో నిలిచిందని ఈ గేయం యావద్దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించిందని ఈ గేయం బ్రిటిష్లను మన దేశం నుండి పారదోలేందుకు మన స్వాతంత్ర సమరయోధులకు ఎంతో ధైర్యాన్ని నింపిందని అందుకే ఈ 150 సంవత్సరాల సందర్భంగా ఈ గేయాన్ని ప్రతి పల్లె పల్లెకు ప్రతి పౌరునికి ప్రతి విద్యార్థి విద్యార్థులకు చేరే విధంగా ప్రతి ఒక్కరి మదిలో దేశభక్తి నింపె విధంగా కార్యక్రమాన్ని చేపట్టాలని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు పిలుపునిచ్చారని అందుకే ప్రతి ఒక్కరు కూడా మన దేశం కొరకు ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు మాణిక్ రావు,రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, పోచారం రాములు జిల్లా సెక్రటరీలు నాగరాజు,రవిశంకర్. పట్టణ అధ్యక్షులు వాసు, విజయ్ సీనియర్ నాయకులు మురళీధర్ రెడ్డి గురునాథ్ బిజెపి నాయకులు అజయ్ బూత్ ప్రెసిడెంట్ మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.




## బీటీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి



**బెల్లంపల్లి నియోజకవర్గంలో నవంబర్ 25 :** బెల్లంపల్లి మండలంలోని అకెనపలి నుండి లింగాపూర్ వరకు 2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడబోయే బీటీ రోడ్ పనులకు మంగళవారం రోజు శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి రహదారి,ప్రతి కాలువ, ప్రతి సమస్యపై ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. అక్కినపల్లి%–%లింగాపూర్ బీటీ రోడ్ పూర్తికావడం ద్వారా ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయి.రైతులకు, విద్యార్థులకు,ఉద్యోగులకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.బెల్లంపల్లి నియోజకవర్గం మొత్తం అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు మరిన్ని అభివృద్ధి పనులు తీసుకువస్తాం" అని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్, నాతారీ స్వామి,స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో భూములు లాక్కోవడం తప్ప అభివృద్ధి శూన్యం

## సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి మండలం ,సంగారెడ్డి పట్టణం , కంది మండలం, కొండాపూర్ మండలానికి సంబంధించిన 21లక్షల 33వేల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు పంపిణీ చేశారు,రెండు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన మున్సిపాలిటీలో ,గ్రామాలలో నయా పైసా అభివృద్ధి లేదు కాంగ్రెస్ నాయకుల స్టేట్ మెంట్ లు మాత్రం ఉన్నాయి పైసా పని లేదు ప్రకటనలకు పరిమితం తప్ప క్షేత్ర స్థాయిలో పనులు లేవు శంకుస్థాపన చేస్తున్నారు... పనులు ప్రారంభించడం లేదు కాంగ్రెస్ అన్ని రకాలుగా విఫలం అయ్యింది,ప్రజలను భయాందోళనలకు గురిచేసి జూబ్లీహిల్స్ లో దొంగ గెలుపు గెలిచారు,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను బొంద పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు,మహిళలకు 2500 లేవు, స్కూటీలు లేవు, తులం బంగారం లేదు, పెంచుతామన్న పెన్షన్ పెంచలే , రైతుల బంధు సక్రమంగా లేదు.. ప్రభుత్వం42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం... ఇప్పుడు ఎందుకు చేయడం లేదు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదా.... బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది పేద కుటుంబాలకు ఇవ్వాల్సిన చీరలను ప్రభుత్వం ప్రచారం కోసం వాడుకుంటుంది గ్రామాలలో స్థానిక ఎన్నికలు ప్రకటన సందర్భంగా ఇందిరమ్మ చీరాల పంపిణీ ఎన్ని చీరాలు పంపిణీ చెసిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఖాయం చీరాల నాణ్యత, పంపిణీ విధానం, అర్హుల ఎంపికలో జరిగిన లోపాలను ప్రజలు గమనిస్తున్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను నిలదీయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

# విద్యార్థుల సంక్షేమం మా ప్రాధాన్యం

## ప్రభుత్వ హాస్టల్స్ అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలి

## విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరగాలి

## కలెక్టర్ పి. ప్రావీణ్య




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జిల్లాలోని బీసీ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ హాస్టల్స్‌ను మరింత మెరుగుపర్చడంలో కార్పొరేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సంగారెడ్డిలోని బీసీ అభివృద్ధి కార్యాలయం ఆధ్వర్యంలో సంగారెడ్డి బీసీ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంగళవారం సంగారెడ్డి పట్టణం లోని బాలురవసతిగృహం విద్యార్థులకు , హాస్టల్ గడ్డ బీసీ బాలికల వసతి గృహం విద్యార్థులకు కిర్బీ సంస్థ, సి.ఎస్.ఆర్. నిధుల ద్వారా స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, స్కూల్ బ్యాగులు, ట్రంక్ బాక్సులను, జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి విద్యార్థులకు అందజేశారు.జిల్లా లోని 34 బిసి హాస్టల్ విద్యార్థులకు కిర్బీ సంస్థ సిఎస్ఆర్ నిధులు 29.89 లక్షల రూ. ద్వారా అందించిన స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు (3102), గ్లాసులు (3102), స్కూల్ బ్యాగులు (1681), ట్రంక్ బాక్సులు (1681) వంటి వస్తువులను జిల్లా కలెక్టర్ విద్యార్థులకు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల విద్యార్థుల కోసం నాణ్యమైన వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. అయితే సమాజం, సంస్థలు బాధ్యతగా ముందుకు వస్తే విద్యార్థుల భవిష్యత్తు మరింత బలోపేతం అవుతుంది అని తెలిపారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణంలో కావడం కోసమే కార్పొరేట్ సంస్థల సహకారంతో ఉపకరణాలు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.




సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు శాత శాతం ఉత్తీర్ణమి సాధించాలని, మంచి మార్కులు విద్యార్థులు సాధిస్తే మరోసారి వచ్చే విద్యార్థులకు ఘనంగా సన్మానించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ప్రావిణ్య ప్రసంగం విద్యార్థుల్లో ఉత్తేజం నింపింది.అనంతరం హాస్టల్ విద్యార్థులతో కలిసి ,వారి మధ్య కూర్చొని వాళ్లతో పాటు అల్పాహారం తీసుకున్నారు. వారి వసతి, భోజన ఏర్పాట్లు ఎలా ఉన్నాయో ప్రత్యక్షంగా విద్యార్థిలను అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భముగా బి సి సంక్షేమాధికారి జగదీశ్ మాట్లాడుతూ ... సంక్షేమ వసతి గృహం విద్యార్థులకు కిర్బీ సంస్థ ద్వారా సిఎస్ఆర్ నిధులతో పంపిణీ చేసిన ఉపకరణాలు , విద్యా సౌకర్యాలకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ అభివృద్ధిలో భాగంగా ముందుకు వచ్చిన కిర్బీ సంస్థకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమాల్లో కిర్బీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ రాజ మహేంద్ర ,హెచ్ ఆర్ నాగరాజు,వార్డెన్ గౌసుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# బెల్లంపల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ బ్యానర్ ఆవిష్కరణ




**బెల్లంపల్లి నియోజకవర్గం రిపోర్టర్ నవంబర్ 25 :** బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, బెల్లంపల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే క్రికెట్ టోర్నమెంట్ బ్యానర్‌ను బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ గడ్డం వినోద్ వెంకట స్వామి ఆవిష్కరించారు. మంగళవారం ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..."బెల్లంపల్లి యువతలో ఉన్న క్రీడాస్ఫూర్తి అభినందనీయమైనది. చదువుతో పాటు క్రీడలు కూడా మన శారీరక– మానసిక అభివృద్ధికి ఎంతో అవసరం. యువత సత్తా చాటుకునేలా ఇలాంటి టోర్నమెంట్లు ఏర్పాటు చేయడం ఎంతో మంచి విషయం.క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువత మంచి దిశగా సాగుతుంది.మా నుండి క్రీడలకు కావలసిన ప్రోత్సాహం నిరంతరం అందుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రత్నం ప్రదీప్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పరి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ జాబిఈమ్ము, జనరల్ సెక్రెటరీ ఆసమ్ అఖిల్, ఈ టోర్నమెంట్ స్పాన్సర్ చేస్తున్న గుర్రం రాజేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు, కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

# దౌత్య మర్యాదలు పాటించలేదని తబదాలకు సిఫార్సు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 25 నవంబర్ 2025**మణికొండ మునిసిపాలిటి ప్రజా పాలన సాక్ష్యముగా జరుపుటకు గాను 18 కోట్లు ఖర్చుపెట్టి మునిసిపల్ పాలనా భవనం కట్టడం అందుకు గాను జిల్లా ఇంచార్జి మంత్రి ఇటీవల ప్రారంభోత్సవం చేయడం జరిగినది. ఈ మధ్య వచ్చిన వార్త పత్రికల సమాచారం మేరకు ఇట్టి ప్రజా సంక్షేమ కార్యక్రమం నకు స్థానిక మాజీ చైర్మన్ కు దౌత్య మర్యాదలు కల్పించలేదని సదరు ప్రభుత్వ అధికారి అయిన మునిసిపల్ కమిషనర్ పై అలిగి భేషజాలకు పోయి ప్రారంభోత్సవానికి హాజరు కాలేదని తేట తెల్లమవు తున్నది. సమాచారం మేరకు పై పెచ్చు సదరు అధికారీని తబాదల చేయించే వరకు మునిసిపల్ కార్యాలయానికి రానని మొండి పట్టు పట్టడం చూస్తుంటే ప్రజా సంక్షేమ పథకాలు కాని అందుకు సంబంధించిన స్థానిక మునిసిపాలిటీ పురోగతిని అసలు కాంక్షించడం లేదనే విషయం ప్రజలు గమనిస్తున్నారు. అసలు మాజీ ప్రజా ప్రతినిధులకు దౌత్య మర్యాదలు పాటించవలసిన అవసరం ప్రభుత్వ అధికారులకు లేదని, ఇట్టి సంప్రదాయానికి భంగం కలిగించకుండా ఈ విషయమై విజ్ఞత కలిగిన స్థానిక శాసన సభ్యుడు జోక్యం చేసుకోకుండా, మాజీలకు మద్దతు కూడా పలుకడనీ, తబదాలకు సిఫార్సు చేయడని భావిస్తూ, సదరు మాజీ ప్రజా ప్రతినిధులందరూ గౌరవ ప్రదముగా మెదులుతూ ప్రజలకు అందు బాటులో ఉంటూ స్థానిక సంక్షేమ పథకాలను అమలు పరిచే విధంగా పాటు పడాలని ప్రజలు కోరు కుంటున్నారు. అట్లాగే ప్రజల మేలుకోరి ఒక మాజీ చైర్మన్ గా కక్ష పూరిత రాజకీయాలకు స్వస్తి పలుకుతూ అధికారుల పనులలో జోక్యం చేసుకోకుండా పట్టిన మంకు పట్టు వదిలి సమ సమాజంలో తమ వంతు కృషి చేస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమంలో పాల్గొంటూ ముందుకు సాగాలని బి.ఆర్.ఎస్ స్థానిక పార్టీ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు హితవు పలికినాడు.

# మహిళల అభివృద్ధి - సమాజ అభివృద్ధి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 25 :** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ పథకంలో భాగంగా మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్,మండలాల తహసిల్దార్లు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళల అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు.మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు.

ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని,మందమర్రి మండలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుతో పాటు మిగతా ప్రాంతాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలుతీసుకుంటున్నామని,దండేపల్లి మండలంలో మహిళల నిర్వహణలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని,మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనంతరం మంచిర్యాల నియోజకవర్గంలోని 1 వేయి 618 స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 43 లక్షల 61 వేల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ టి ఐ నెంబర్ అంకతి శ్రీనివాస్,లక్షెట్టిపేట మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నలిమేల రాజు,మాజీ సర్పంచ్ కందుల మోహన్,మాజీ మార్కెట్ అధ్యక్షుడు బియ్యల తిరుపతి, అధికారులు,ప్రజా ప్రతినిధులు,మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జెండా వెంకటాపూర్ సొసైటీ ద్వారా భీమా చెక్కు పంపిణీ



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 25 :** మృతుడి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేసిన పీఏసీఎస్ ఛైర్మన్ తిప్పని లింగయ్య లక్షెట్టిపేట మండలంలోని ఉత్కూరు గ్రామానికి చెందిన ముస్క శంకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.కాగా ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం జెండా వెంకటాపూర్ హెడ్ క్వార్టర్ లక్షెట్టిపేట లో మృతుడు పంట రుణం తీసుకోగా అతని పేరిట భీమా కంపెనీ కి సొసైటీ వారు ఇన్సూరెన్స్ కట్టడంతో 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ మంజూరు అయింది. పీఏసీఎస్ జెండా వెంకటాపూర్ సంఘం చేత పీఏసీఎస్ ఛైర్మన్ తిప్పని లింగయ్య,వైస్-ఛైర్మన్ కాసు సురేష్,ఏ.డి.సి.సి.బ్యాంక్ మేనేజర్ నరేష్,పి.ఏ.సి. ఎస్.సీఈవో విష్ణువర్ధన్ రావు చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యురాలు ముస్క లత కు రెండు లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు.

# రొంపిచర్ల ఎస్సైగా హరిబాబు బాధ్యతలు స్వీకరణ

రొంపిచర్ల మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా హరిబాబు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు నరసరావుపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సై గా పనిచేశారు. సాధారణ బదిలీలలో భాగంగా జిల్లా కేంద్రమైన నరసరావుపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి నేడు రొంపిచర్ల మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించారు.







**ప్రజాబలం ప్రతినిధి:**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పుల్కల్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు పుల్కల్ రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగు రైతు శ్రీ అనంత రావు కులకర్ణి ఆధ్వర్యంలో జరిగింది. ఇట్టి సమావేశంలో ఉద్యానవన శాఖ అధికారి శ్రీమతి సమత , శ్రీమతి రమాదేవి ఏడిఈ అగ్రికల్చర్ , పుల్కల్ అగ్రికల్చర్ అధికారి శ్రీమతి చైతన్య మరియు జిల్లా సహకార శాఖ అధికారి అసిస్టెంట్ రిసార్ శ్రీ వినయ్ కుమార్ మరియు గోద్రెజ్ ఆగ్రోవేట్ ఏరియా సూపర్వైజర్ శివరాం శ్రీనివాసు ఆడిటర్ పట్లోళ్ల నరసింహారెడ్డి , ప్రసంగించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. రైతుల రైతుల అనుమానాలు నివృత్తి చేసి సాగు చేసేటందుకు అవసరమైన విషయాలని స్పష్టంగా రైతులకు చెప్పడం జరిగింది. ఇందులో పిఏసిఎస్ వైస్ చైర్మన్ కోపిలా కిష్టయ్య, కాశీ గారు ప్రవీణ్ జిల్ల మహేష్ బాబు, సీఈఓ నాగయ్య 50 మంది రైతులు పాల్గొనడం జరిగింది.

# జాతీయ పక్షి నెమళ్లకు నిరాశ్రయం కలిగించ వద్దు









**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 25 నవంబర్ 2025**మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు మంగళవారం రోజున స్థానిక నర్సంపల్లి సర్వేనెంబర్ 71, బుల్కాపూర్ నాలా మరియు చిత్రపురి సొసైటీ మధ్యగల 11 ఎకరాల ప్రభుత్వ స్థలంలో చెట్లు నరికి పక్షులకు ముఖ్యంగా జాతీయ పక్షి నెమళ్లకు నిరాశ్రయం కలిగిస్తూ పర్యావరణ పద్ధతులు పాటించకుండా ఇష్టాను సారంగా రహదారి నిర్మాణం జరుపుతున్న ప్రదేశాన్ని పరిశీలించడం జరిగినది. ఈ ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో పనులు చేపట్టిందని సూచిస్తూ ఎక్కడ బోర్డు కూడా కనపడుటలేదు. ఆ సమయంలో అక్కడగా వచ్చిన ఒక వ్యక్తి తాను మెగా ఇంజనీరింగ్ జూనియర్ ఇంజనీర్ అని ఈ ప్రాంతంలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ తరఫున ఎస్టిపి నిర్మాణం చేపడుతున్నారని తెలియ జేయడం జరిగినది. చిత్రపురి సొసైటీ హెచ్.ఎం.డి.ఏ మంజూరు చేసిన లేఅవుట్ మరియు అందులో వారు ఎస్టిపి నిర్మాణం చేసుకోవడం జరిగింది కానీ ప్రజలకు ఉన్న సమాచారం మేరకు ఆ ఎస్టీపీ నిర్వహణ నిరర్థకంగా మిగిలింది. ఇప్పటికే చిత్రపురి సొసైటీ పై పలు ఆరోపణలు ఉండడం, అక్కడ ఉన్న ఖాళీ ప్రదేశాలను గతంలో పంచాయతీకి గాని ప్రస్తుత మున్సిపాలిటీ గాని గిఫ్ట్ డీడ్ చేయకుండా మున్సిపాలిటీ నిధులు వెచ్చించి ప్రజా ధనంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం చట్టరీత్యా చెల్లదు. చిత్రపురి సొసైటీలో ఉన్న ఎస్టిపి నిర్వహణ గురించి ప్రశ్నించాల్సిన అధికారులు మిన్నకుండా ఉండడం వారి చేతకాని తనానికి సూచికగా ఉన్నది. ఈ ప్రాంతంలో ఎస్టిపి నిర్మాణం ఎవరు చేపడుతున్నారు అది ఏరకంగా ఎవరికి ఉపయోగపడుతుందో ఇప్పటివరకు అధికారికంగా ఏ ప్రకటన లేదు. ఒకవేళ ఈ ప్రాంతంలో ఎస్టిపి నిర్మాణం చేపట్టాలని తలచిన పర్యావరణ సమతుల్యం పద్ధతులను పాటించకపోవడం దురదృష్టకరం. కావున విజిలెన్స్ విభాగం, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, హైడ్రా అధికారులు మరియు సంబంధిత ఇతర విభాగాల అధికారులు తక్షణమే స్పందించి పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి నిజ నిజాల నిగ్గు తేల్చాలని భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో సీతారం ధూళిపాళ, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, మొహమ్మద్ ఆరీఫ్, జైరాం, బొడ్డు శ్రీధర్, బిందూ, దేవి, దస్తగిరి, సముద్రాల రమేశ్ తది తరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడా లో విషాదం

## మార్కులు తక్కువ వచ్చాయని తల్లిదండ్రుల మందలింపు

## పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య

హైదరాబాద్ హబ్సిగూడలో ఒక యువతి బిల్డింగ్ పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. హబ్సీగూడ వీధి 1 జ్యోతి ఎమరాల్డ్ అపార్ట్ మెంట్ లో వుంటున్న సుకుమార్ రెడ్డి కూతురు సిరి వైష్ణవి హబ్సిగూడా లోని శ్రీ చైతన్య స్కూల్ లో పదవ తరగతి చదువుతోంది. మార్కులు తక్కువవస్తున్నాయి అని తల్లిదండ్రులు మందలించచారు. దాంతో వైష్ణవి మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుంది. తాను వుంటున్న ఆపార్ట్ మెంట్ పై నుంచి దూకి చనిపోయింది. ఉస్మానియా యూవిర్సిటీ పోలీసులు విద్యార్థిని మృతదేహాని గాంధీ ఆసుపత్రికి తరలించారు..

## సేవ భారతి ఆధ్వర్యంలో పలు ఐటీ కంపెనీల సహకారంతో విద్యార్థులకు ల్యాప్ టాప్ లు,43 ఇంచ్ ఎఈడి స్క్రీన్ లను రఘునాథ్ వెరబెల్లి పంపిణీ




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 25 :** ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ విద్యా అందించాలనే లక్ష్యంతో మంచిర్యాల పట్టణం ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్ మరియు గర్మిళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిజిటల్ ల్యాబ్ కోసం సేవ భారతి ఆధ్వర్యంలో పలు ఐటీ కంపెనీల సహకారంతో పాఠశాలలకు ల్యాప్ టాప్ లు, 43 ఇంచ్ ఎ ఈ డి స్క్రీన్ లను రఘునాథ్ వెరబెల్లి అందించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు కంప్యూటర్ విద్య ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ ల్యాబ్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని రఘునాథ్ తెలిపారు.ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరలు పంపిణీ



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 24 :** మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు ఎల్లారం గ్రామంలో గ్రామ మహిళా మణులకు ఇందిరమ్మ చీరలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పింగిలి రమేష్,సీ సీ సుమలత, వి ఓ లీడర్ బిల్ల మమత,ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగినది,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెట్పల్లి రాజారావు,మాజీ ఉప సర్పంచ్ హనుమండ్ల సత్యవ్వ,డీలర్ బిల్ల పద్మ,గ్రామ నాయకులు సందెల శ్రీనివాస్,టేక్మెట్ల యేసయ్య,రాజేశం రమేష్,సీఏ రజిత,గ్రామ మహిళలు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లోక్ చంద్ర ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మోహన్
### జిల్లా ఎస్పీకి ఫిర్యాదు
### జిల్లా ఎస్పీకి ఫిర్యాదు
### న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ఎస్పీ






**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 25 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** గత 50 రోజుల క్రితం బహుజన సమాజ్ పార్టీ, అందోల్ నియోజకవర్గ నాయకుడు,( క్లీ%శీ%కర యూట్యూబ్ ఛానల్ సీఈఓ ) అల్లే లోక్ చంద్ర,(30) మంజీరా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన, జిల్లాలో కలకలం సృష్టించింది, కాకపోతే ఆయన ఆత్మహత్యకు కారకులైన వారిపై, చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకోవాలని, బహుజన్ సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మోహన్ అన్నారు, సోమవారం మృతుడి లోక్ చంద్ర, తల్లి అల్లే ప్రమీల, తో కలిసి జిల్లా ఎస్పీ కార్యాలయానికి, బహుజన్ సమాజ్ పార్టీ బృందం వెళ్లి జిల్లాఎస్పీని కలిశారు, ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ, లోక్ చంద్ర,ఆత్మహత్యకు గల కారణాలను, లిఖితపూర్వకంగా, అలాగే జోగిపేట పట్టణంలోని ఓ స్థల వివాదానికి, సంబంధించిన పత్రాలను, జిల్లా ఎస్పీకి, అందజేయగా వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, ఈ కేసులో ఓ పోలీస్ అధికారిని సస్పెండ్ చేయడం జరిగిందని, మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదును కూడా, పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి, ఆత్మహత్యకు కారకులైన ఎంతటి వారినైనా ఉపేక్షించ బోమని, ఇందులో విచారణ జరుగుతుందని, త్వరలోనే వారిపై చర్యలు తీసుకుంటామని, తెలిపినట్టుగా మోహన్ వివరించారు, అవసరమైతే ఈ కేసును తప్పుదోవ పట్టించేందుకు, ప్రయత్నాలు చేసే వారిపై కూడా, చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్లు, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు మోహన్, మృతుడి తల్లి అల్లే ప్రమీలలు,తెలిపారు, ఎస్పీ ని కలిసిన వారిలో, బహుజన సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుధీర్, కార్యదర్శి అశోక్, అందోల్ నియోజకవర్గ ఇన్చార్జి బుచ్చయ్యతో పాటు, మృతుడు లోక్ చంద్ర, కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు....

## హుస్నాబాద్ నియోజకవర్గంలోని మండలాల మహిళ సంఘాలకు నిధులు విడుదల

హైదరాబాద్మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు విడుదల చేసారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం నాడు మినిస్టర్ క్వార్టర్స్ లో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన 7 మండలాలకు స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేసారు. హుస్నాబాద్ లోని 7 మండలాల్లోని 5329 స్వయం సహాయక సంఘాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయల వడ్డీ రుణాలు చెక్కులు పంపిణీ చేసారు. హుస్నాబాద్ మండలానికి సంబంధించి 445 మహిళా సంఘాలకు 46 లక్షల రూపాయలు, అక్కన్నపేట మండలానికి సంబంధించి 754 మహిళా సంఘాలకు 85 లక్షల రూపాయలు, కోహెడ మండలానికి సంబంధించి 964 మహిళా సంఘాలకు కోటి 18 లక్షల రూపాయలు , చిగురు మామిడి మండలానికి సంబంధించి 821 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు , సైదాపూర్ మండలానికి సంబంధించి 703 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు, ఎల్కతుర్తి మండలానికి సంబంధించి 775 మహిళా సంఘాలకు 74,42,00 రూపాయలు, భీమదేవరపల్లి మండలానికి సంబంధించి 867 మహిళా సంఘాలకు 85 లక్షల 16 వేల రూపాయల చెక్కులు విడుదల చేసారు.

# సరఫ్ పల్లి లో జోరుగా అక్రమ ఇసుక వ్యాపారం
## మంజీరా నది నుంచి ఇసుక తరలింపు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 25 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** చౌటకూర్, మండల పరిధిలోని సరఫ్ పల్లిలో, ఇసుక అక్రమ వ్యాపారం, మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది, గ్రామ శివారులోని ప్రవహిస్తున్న, మంజీరా నది నుంచి, అక్రమార్కులు ఇసుకను తరలించి, సొమ్ము చేసుకుంటున్నారు, గ్రామానికి చెందిన కొందరు, ట్రాక్టర్ యజమానులు, మంజీరా నది వరకు ప్రత్యేక రహదారిని ఏర్పాటు చేసుకొని, రాత్రి పగలు తేడా లేకుండా, నది గర్భం నుంచి ఇసుకను, ఒడ్డుకు చేర్చుతూన్నారు, గడిచిన నాలుగైదు రోజులుగా, కూలీల సహాయంతో ట్రాక్టర్ల లో,ఇసుకను నది ఒడ్డుకు తరలించి, నిలువ చేస్తున్నారు, ఒక్కో ట్రాక్టర్కు ఇసుకలోడును,రూ, 500, వేల నుంచి10, వేల వరకు తమ జేబులు నింపుకుంటు, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు, ఇసుకను అక్రమంగా తరలిస్తున్న, ట్రాక్టర్లను, రెవెన్యూ అధికారులు అడ్డుకొని, పోలీస్ దానా పోలీస్ స్టేషన్కు కు తరలించి, నది ఒడ్డున నిలువ ఉంచిన ఇసుకను సీజ్ చేశారు, స్వాధీనం చేసుకున్న ఇసుకను, రెండు మూడు రోజుల్లో వేలం వేస్తామని, చౌటకూర్, తహసిల్దార్ కిష్టయ్య, పేర్కొన్నారు.......

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పరిశీలించిన కలెక్టర్
### అదనపు గదుల నిర్మాణానికి కలెక్టర్ నిధుల కేటాయింపు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 25:**ఉప్పల్ జెడ్పిహెచ్ఎస్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీని మంగళవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాలేజీలో సమస్యలను ప్రిన్సిపాల్ తో అడిగి తెలుసుకున్నారు. కాలేజీ మొత్తంలో 450 మంది విద్యార్థులు ఉన్నారని కేవలం ఐదు గదులలోనే రెండు పూటలా క్లాసులు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులకు చాలా అసౌకర్యంగా ఉందని ప్రిన్సిపల్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ అదనపు గదుల నిర్మాణానికి ఇంజనీరింగ్ వింగ్ వాళ్లతో తనిఖీ చేయించి అదనపు గదుల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా, అదనంగా బాత్రూములు కూడా కావాలని ప్రిన్సిపల్ కోరారు. జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ హెడ్మాస్టర్ పాఠశాలకు అదనపు గదులు డైనింగ్ హాల్ కావాలని కలెక్టర్ ను కోరారు. తనకు ప్రతిపాదనలు పంపాలని పరిశీలించి మంజూరుచేస్తామని కలెక్టర్ సూచించారు. అనంతరం, కాలేజ్ వాచ్మెన్ తనకు సరిగా జీతం రావడం లేదని చాలా ఇబ్బంది కలుగుతుందని కలెక్టర్ కు వినతి పత్రం అందజేయగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ విజయ్ ఫ్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు.




## మందమర్రి నుండి శబరిమలకు మహా సైకిల్ యాత్ర
### -సైకిల్ యాత్రతో బయలుదేరిన మర్రి శివ స్వామి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 25**మంచిర్యాల జిల్లా మందమర్రి హరిహర దేవస్థానం అయ్యప్ప గుడి నుండి మర్రి శివ స్వామి మంగళవారం శబరిమలైకి మహా సైకిల్ యాత్రను ప్రారంభించారు. గతంలోనే ఆయన మందమర్రి నుంచి శబరిమలకు సుమారు 1700 కిలోమీటర్ల దూరాన్ని ఆరుసార్లు మహా పాదయాత్రగా పూర్తిచేసి భక్తిశ్రద్ధ కలిగిన అయ్యప్ప స్వామిగా పేరుగాంచారు. అదే విధంగా, అయ్యప్ప స్వాముల ఆశీస్సులతో దేశవ్యాప్తంగా ఉన్న అనేక జ్యోతిర్లింగాలకు కూడా సైకిల్పై యాత్ర చేసిన అనుభవం ఆయనకుంది. ఈ సారి కూడా హరిహర దేవస్థానం నుంచి శబరిమలకు 1700 కిలోమీటర్ల మహా సైకిల్ యాత్ర ప్రారంభించగా, గురుస్వాములు హరిహర సన్నిధిలో ప్రత్యేక ఆశీస్సులు అందించారు. శివ స్వామికి శబరిమ యాత్ర విజయవంతంగా పూర్తికావాలని, అయ్యప్ప స్వాముల కృపకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు శుభాకాంక్షలు తెలిపారు.

## స్థానిక సంస్థలకు ఎన్నికల దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రంగం అప్రమత్తం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/స్థానిక సంస్థలను దృష్టిలో ఉంచుకొని, జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, అక్కడి పరిస్థితిని సమీక్షించాలని, గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిని సత్రువర్తన కోరుతూ ముందస్తుగా బౌండ్ ఓవర్ చేయాలన్నా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్.హెచ్.ఓ లు తమ, తమ ఏరియాలో గల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి, సంబంధిత అధికారులతో మాట్లాడుతూ.. అక్కడి పరిస్థితులను సమీక్షించడం జరిగింది. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన, హిస్టరీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

# రెండేళ్లు పూర్తవుతున్నా నూతన అక్రిడిటేషన్లు జారీ చేయని ప్రభుత్వం: టీ యూ డబ్ల్యూ జె

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్లు జారీ చేసే విషయంలో ప్రభుత్వం, మీడియా అకాడమీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తవుతున్నా ఇప్పటివరకు అక్రెడిటేషన్‌లకు సంబంధించిన మార్గదర్శకాలు, జీవో జారీ చేయకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు.



మార్గదర్శకాల రూపకల్పన పేరుతో కమిటీలు వేసుకుంటూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, ఈ విధంగా ముందుకు సాగితే మరో రెండు సంవత్సరాలు అయినా కొత్త అక్రెడిటేషన్‌లు జారీ అవుతాయా అనే అనుమానం జర్నలిస్టుల్లో నెలకొందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన కార్డులను మూడు నెలలకు ఒకసారి గత సంవత్సర కాలంగా పొడిగిస్తూ స్టిక్కర్లు అంటించుకుని తిరగడం జర్నలిస్టుల పరిస్థితి ఏ స్థాయికి చేరిందో స్పష్టమవుతోందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో 23 వేల అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయగా, ప్రస్తుతం వాటి సంఖ్యను తగ్గించడానికి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తోందన్న అనుమానం జర్నలిస్టుల్లో నెలకొన్నదని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పంచేసే ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రెడిటేషన్ ఉండాలని అప్పుడు ఇస్తే ఇప్పుడు వాటిని ఏ విధంగా కోతపెట్టాలనే ఆలోచన చేస్తుండటం వల్లే ఈ ఆలస్యం జరుగుతుందనే చర్చ జర్నలిస్టుల్లో నెలకొందని వారు ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నోటిఫికేషన్ రానుండటం, ఒకదాని తర్వాత ఒకటి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కార్డుల జారీ ప్రక్రియపై ఎలాంటి స్పష్టత లేకపోవడం విచారకరమని ఆందోళన వ్యక్తం చేశారు.మరో నెల రోజులు గడిస్తే మరో స్టిక్కర్ వేసుకోవాల్సిన దుస్థితి జర్నలిస్టులకు వస్తుందన్నారు.

చిన్న పత్రికల జర్నలిస్టులు కూడా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎంపానెల్మెంట్, అప్‌గ్రేడేషన్‌లపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు అంశాలపై తక్షణమే సమాచార శాఖ మంత్రి, మీడియా అకాడమీ చైర్మన్, కమిషనర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే పరిష్కార చర్యలు చేపట్టకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

## లేబర్ కోడ్ లు రద్దు చేయకుంటే దేశవ్యాప్తంగా షట్ డౌన్

### సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 25** బిజెపి మోడీ ప్రభుత్వం దేశ వృద్ధిలో పునాదులుగా ఉన్న కార్మిక వర్గాన్ని, కార్పొరేట్ల ఖజానా నింపే మెట్లుగా, ఆధునిక బానిసలుగా మార్చడానికి తీసుకొచ్చిన నాలుగు లెబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు నవంబర్ 26 న నిరసనలు, ర్యాలీలను మన సింగరేణి సంస్థలో కూడా కాంట్రాక్టు కార్మికులందరు ఐక్యంగా పాల్గొన్ని జయప్రదం చేయాలని ఈ రోజు మందమర్రి ఏరియాలోని సివిల్ వద్ద సివిక్ కాంట్రాక్టు కార్మికుల గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశాని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ...

బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక వర్గంపై మరోవైపు దేశానికి వెన్నెముక లాంటి రైతులపై నల్ల చట్టాలు తెస్తు వాళ్ల మెడలకు ఊరితాళ్లను బిగిస్తున్నారు.రైతులు నల్ల చట్టాలను వ్యతిరేకంగా నిలబడి సం"రా కాలం పోరాడి ప్రధాన మంత్రి మోడిగారితోనే తప్పైందని చెప్పేవిధంగా పోరాటాన్ని ముందుకు తీసుకుపోయారన్నారు. అయిన కార్పొరేట్ల ఖజానా నింపడమే కర్తవ్యంగా పనిచేస్తున్న మోడీ ప్రభుత్వం కన్ను ఇప్పుడు కార్మికవర్గపై పడిందనీ. అందుకే కార్పొరేట్ల ఖజానా నింపే యంత్రాలుగా మార్చడానికే నాలుగు లెబర్ కోడ్ లను తీసుకువచ్చిందనీ ఆగ్రహం వ్యక్తం చేసారు. కార్మికవర్గం జోలికస్తే రాజ్యాలనే కూల్చిన చరిత్రను మరచిన బిజెపి మోడీ ప్రభుత్వాన్నికి కార్మికవర్గ హక్కుల జోలికస్తే చరిత్రను మళ్లీ చూపించడమే. అందుకే నవంబర్ 26 న జరిగే నిరసన, ర్యాలీ, ఆందోళన కార్యక్రమాల్లో కాంట్రాక్టు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని బిజెపి మోడీ ప్రభుత్వాన్నికి కార్మిక వర్గ శక్తి చూపించాలని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం సిఐటియుగా కాంట్రాక్టు కార్మికులకు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం లెబర్ కోడ్ లు రద్దు చేయకుంటే కార్మికులందరం దేశవ్యాప్తంగా పనులను షట్ డౌన్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యండి ఇమామ్, సతీష్, శ్రీనివాస్, సతీష్, మల్లేష్, రమేష్, ఆర్. శ్రీనివాస్, రాజు, సదానందం, సాగర్, యన్. రమేష్, బాలరాజు, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ గోల్డ్ కప్ పోటీలు -ఈనెల 30న జిల్లా జట్టు ఎంపిక



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 25** తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రికెట్ గోల్డ్ కప్ లో పాల్గొనేందుకు మంచిర్యాల జిల్లా క్రికెట్ జట్టును ఈ నెల 30 న జిల్లా కేంద్రంలో ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పైడిమల్ల నర్సింగ్, సెక్రటరీ అల్లం వెంకటేశ్వర్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే క్రికెట్ గోల్డ్ కప్ పోటీలో పాల్గొనేందుకు 23 సంవత్సరాల పైబడిన నలుగురు క్రీడాకారులు మిగతా 12 మంది 16 నుండి 23 సంవత్సరాల లోపు వయసు గల వారిని ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. నైపుణ్యం గల క్రీడాకారులు జిల్లావ్యాప్తంగా వివిధ మండలాల నుండి మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎంపిక చేసే కేంద్రానికి ఈనెల 30న ఉదయం 9 గంటలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు జాడి శేఖర్, అల్లం గౌతమ్ తదితరులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా నుంచి యువతకు జాతీయ గౌరవం

### 'యూనిటీ మార్చ్' కోసం రాజు శెట్టి కురుమ, అవినాష్ రెడ్డి ఎంపిక





రంగారెడ్డి: యువజన శక్తి, జాతీయ ఏకతను ప్రతిబింబించే ప్రతిష్టాత్మక లి'యూనిటీ మార్చ్'లికు రంగారెడ్డి జిల్లా నుంచి రాజు శెట్టి కురుమా మరియు అవినాష్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది.

దేశం యొక్క గొప్ప సంస్కృతి, సంప్రదాయ వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తూ "Unity in Diversity ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" సందేశంతో ఈ యాత్ర చేపట్టబడుతోంది.

ఈ ప్రతిష్టాత్మక మార్చ్ మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో జరుగనుంది.

ఈ యాత్రకు మరింత ప్రతిష్టను తీసుకురావడానికి, పాల్గొనబోయే యువతతో పాటు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు కూడా భాగస్వామ్యం కానున్నారు. దీనివల్ల దేశ వ్యాప్తంగా యువతకు ఇది అరుదైన, జీవితాంతం గుర్తుండిపోయే అవకాశం అవుతుంది.


రంగారెడ్డి జిల్లాను ప్రాతినిధ్యం వహిస్తూ ఎంపికైన రాజు శెట్టి కురుమ మరియు అవినాష్ రెడ్డి, ఈ అవకాశంపై ఆనందం వ్యక్తం చేస్తూ, జాతీయ ఏకత సందేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు.

# సింగరేణిలో మొట్టమొదటి సోలార్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్

### రెండురోజుల్లో ప్లాంటు ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి
### సింగరేణి సి అండ్ ఎండి ఎన్. బలరాం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 25:** రాష్ట్ర ప్రభుత్వ చొరవతో సింగరేణిలో ఏర్పాటు చేసిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్)
మందమర్రి సింగరేణి సోలార్ ప్లాంట్ లో ఏర్పాటు
ఏడాదికి 90 లక్షల యూనిట్ల సోలార్ విద్యుత్ సద్వినియోగం
సుమారు 70 లక్షల రూపాయల వరకు ఆదా
ట్రయల్ రన్ విజయవంతం కావడంతో సింగరేణి వ్యాప్తంగా
బీఈఎస్ఎస్ ల ఏర్పాటుకు సన్నద్ధం అయినట్లు సీఎండీ ఎన్.బలరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పగటిపూట ఉత్పత్తి జరిగే సోలార్ విద్యుత్తులో వినియోగించబడని విద్యుత్తును ఉచితంగా గ్రిడ్ కు సరఫరా చేయకుండా, బ్యాటరీలో నిలువ చేసుకొని, అవసరమైనప్పుడు వాడుకునే అవకాశం కలిగించే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలో ప్రారంభించనున్నామన్నారు. పునరుత్పాదక విద్యుత్తు పెంపుదల కోసం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేస్తున్న విశేషమైన కృషిలో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ మందమర్రి ఏరియాలో గల తన 28 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కు అనుబంధంగా ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్) ను ఇటీవల ఏర్పాటు చేసిందన్నారు. ఇది ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన ప్రయోగాత్మక ప్లాంట్. దీనిని రెండు మూడు రోజుల్లో ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు.






**బీఈఎస్ఎస్ ఎందుకు? ఉపయోగం ఏమిటి?**

రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్తుకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని సింగరేణితో సహా పలు రాష్ట్ర సంస్థలు సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి. సింగరేణి సంస్థ ఇప్పటికే తన ఏరియాల్లో 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. ఇవి సమర్థంగా పనిచేస్తూ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ విధంగా ఉత్పత్తి చేసే విద్యుత్తును తెలంగాణ ట్రాన్స్ కో గ్రిడ్ ద్వారా అనుసంధానం చేసి సరఫరా చేస్తున్నారు. అయితే సింగరేణిలో డిమాండ్ లేని సమయాల్లో ఉత్పత్తి అవుతున్న సోలార్ విద్యుత్ ను గ్రిడ్కు ఉచితంగా సరఫరా చేయడం జరుగుతోంది. ఇలా మిగిలిపోయిన సోలార్ విద్యుత్తును పూర్తిగా సద్వినియోగం చేసుకోవడానికి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ద్వారా నిల్వ చేసి గరిష్ట విద్యుత్ వినియోగం ఉండే సమయం లో కంపెనీ అవసరాలకు వినియోగించడం జరుగుతుంది. సాంకేతికపరంగా బీఈఎస్ఎస్ అత్యాధునికమైన సోలార్ విద్యుత్తు నిల్వ మరియు పొదుపు వ్యవస్థగా పేర్కొనవచ్చు.



రాష్ట్ర ప్రభుత్వం వారు త్వరలో పెద్ద ఎత్తున సుమారు 250 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని సంకల్పించిన నేపథ్యంలో మందమర్రిలో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 1 మెగావాట్ బ్యాటరీ ఎనర్జీ సిస్టమ్ ఒక తొలి అడుగుగా భావించవచ్చు. సుమారు 2.73 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ వలన సింగరేణి సంస్థ ఏడాదికి సుమారుగా వినియోగించబడని 9.1 లక్షల యూనిట్ల సోలార్ విద్యుత్తును సద్వినియోగం చేసుకుంటూ 70 లక్షల రూపాయల వరకు ఆదా చేసుకునే అవకాశం ఏర్పడుతుంది.

రాష్ట్రంలో అనేక సోలార్ విద్యుత్తు ప్లాంట్లు ఉన్నప్పటికీ తొలిసారిగా బీఈఎస్ఎస్ ఏర్పాటు చేసే అవకాశం తమకు కల్పించినందుకు సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు లకు తమ ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో సింగరేణి వ్యాప్తంగా అనువైన చోట్ల ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com